NIRANKUSOPAKHYANAMU

BY

RUDRA KAVI

V. RAMASWAMY SASTRULU & SONS

192, Esplanade Row

MADRAS.

1916.

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రభారతము—		
ఆది, సభాపర్వములుగల సంపుటము ,, ...	1	12
ఆరణ్యపర్వముగలసంపుటము ,, ...	1	12
విరాటోద్యోగపర్వములుగలసంపుటము ,, ...	1	12
శాంతిపర్వము ,, ,, ...	1	12
ఆదిపంచకము, ఒకటేసంపుటము ,, ...	5	0
లంకావిజయము, సటీక ...	1	8
కృష్ణరాయవిజయము, కుమార. ధూర్జటి ...	0	8
భాస్కరరామాయణము, చక్కనికూర్పు ...	2	8
నిర్వచనోత్తరరామాయణము ...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము, చక్కనికూర్పు	1	8
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనికూర్పు ...	2	8
గోపీనాథరామాయణము, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యకావ్యము	4	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కఁగ ముద్రితము	0	8
వసుచరిత్ర, సవ్యాఖ్యానము ...	2	8
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	1	8
శృంగారనైషధము, శ్రీనాథకవిది ...	0	10
కాశీఖండము ,, ...	1	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది ...	3	0
డిటో మేలుప్రతి, చక్కనిబైండు ...	4	0
డిటో అత్యుత్తమప్రతి ...	5	8
మనుచరిత్ర, సటీక ...	1	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	8
ఆముక్తమాల్యద, సటీక, చక్కనిప్రతి ...	3	0
కళాపూర్ణోదయము, దళసరికాగితములు ...	1	8
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	8
విజయవిలాసము, చేమకూర. వేంకటకవి ...	0	4
సారంగధరచరిత్ర, చేమకూర. వేంకటకవికృతము ...	0	8
బిల్హణీయము, చక్కనికూర్పు ...	0	8
వైజయంతీవిలాసము ,, ...	0	8
గంగరాయచరిత్ర, దిట్టకవి. నారాయణకవిప్రణీతము ...	0	8
రామాభ్యుదయము, అయ్యలరాజు. రామభద్రకవికృతము ...	1	4
నీలాసుందరీపరిణయము, కూచిమంచి. తిమ్మకవికృతము ...	0	4

శ్రీరస్తు.

నిరంకుశోపాఖ్యానము

కందుకూరు. రుద్రయకవిప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్‌వారిచే

ప్రకటితము.

1916.

PRINTED BY

V. RAMASWAMY SASTRULU & SONS,

AT THE AUDI SARASWATY NILAYA PRESS,

69, MALAYAPERUMALL STREET, MADRAS.—1916.

పీఠిక.

ఈనిరంకుశోపాఖ్యానము రచించినమహాకవి రుద్రయ్య, స్వర్ణకారుఁడు (కమసాలి), ఇంటిపేరు కందుకూరివారు, ఇతనితండ్రి పెదలింగన్న, తల్లిపేరు దెలియుట కేయాధారము లేకున్నను జతుర్థాశ్వాసాంతపద్యమునందు 'సాధ్వీశతవినుత చెన్నమాంబాసుత' అని సోమేశ్వరునకు విశేషణము వాడినందున నీచెన్నమ్మ తల్లి యనియు, నీమె సోమేశ్వరువరప్రసాదంబున రుద్రయను బుత్త్రుఁగాఁ బడసియుండవచ్చుననియుఁ దోఁచుచున్నది. ఈతనినివాసస్థలము నెల్లూరిమండలమునందలి కందుకూరను గ్రామము. ఈతనివంశమువార లిప్పటికి నాయూరనున్నట్లు తెలియుచున్నది. ఇతఁడు గుంటుపల్లి భాస్కరుని కాలమువాఁడగుటచేఁ గ్రీ॥ శ॥ ప్రాంతమువాఁ డని కవులచరిత్ర నుడువుచున్నది. ఇక్కవి నిరంకుశోపాఖ్యానమే కాక సుగ్రీవవిజయ మనుమఱియొక ప్రబంధమునుగూడ రచించెను. ఆగ్రంథమును గుఱించి యీకావ్యమునందుఁ బ్రశంససేయకుండుటవలన నీకబ్బమురచించినపిదప దానిని రచించినట్లూహింప వలసియున్నది.

ఇతం డాశ్వాసాంతగద్యమునందు 'పెదలింగనార్యగర్భార్ణవపూర్ణిమాత్రేయ' యని వక్కాణించియున్నాఁడు. తొల్లిటికవు లెల్లరు మాతృగర్భము నర్ణవమునకుం బోల్చి తాము చంద్రులమని చెప్పియుండిరే కాని యీలాగునఁ జెప్పలేదు. ఇట్లునుడువుటకు నేదేని పూర్ణాభిప్రాయము కవి మనమున నుంచుకొనియుండు ననవలసియున్నది. ఊహింప విద్వజ్జనులు ప్రార్థితులు. ఈగ్రంథమును గందుకూరిసోమేశ్వరనాథునికిం గృతి యిచ్చెను. యీకవి స్వర్ణకారుండయ్యును నిప్పటిదురభిమానదుర్విదగ్ధులవలెఁ గాక యత్యంతము దేవబ్రాహ్మణభక్తియు, ఆస్తిక్యముఁ గలిగినవాఁ డనుటను నీతనిగ్రంథమునం దచ్చటచ్చట సముచితముగ వర్ణింపఁబడినపద్యంబులే చాటుచున్నవి. ఈతనికవిత్వము మిక్కిలి రసవత్తరమును, మృదుమధురపదభూయిష్ఠంబును, కౌశికీవృత్తిప్రవిష్టంబును, ద్రాక్షాపాకోపశోభితంబును నై పఠితృశ్రోతృజనంబుల హృదయంబుల మహానందాంబుధి నోలలాడించుచున్నది. ప్రౌఢపదప్రయోగమును, సమాస సంవిధానచాతుర్యమును బట్టిచూడ నీతనివ్యాకరణశాస్త్రపాండిత్య మపారమని తోఁచుచున్నది. వర్ణనాసందర్భముల

యందు సమయానుగుణముగఁ జక్కనిలోకోక్తుల నిముడ్చి రసభావాదులఁ బోనాడక స్వభావోక్తిని వర్ణించుకవులలో నితని నెవ్వరుఁ బోలరనఁ దగును. ఈగ్రంథమున విటజనుల వేషభాషలును వారిపై వేశ్యకాంతలు ప్రయోగించుమాయోపాయంబులును నెంత ముచ్చటగ నెంత రమ్యముగ వర్ణింపఁబడి యున్నవో చూడుఁడు. ఈగ్రంథము నెట్టివేశ్యాలంపటుఁడైనను జక్కఁగఁ జదివి యర్థము గ్రహించినచోఁ దోడన వారియం దాతనికి రోఁత జనించుట యబ్రము గాదు. ఈతనికవిత్వము గుఱించి సక్రమముగ నెంతేని వ్రాయవలసియున్నను దీఱికలేమిఁ గాలాంతరమున నగుఁగాక యని మండూకప్లుతి యొనర్చినందుల కెంతయుఁ జింతగనే యున్నది. ఈగ్రంధమునందలికథ తెనాలి. రామకృష్ణునిపాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మకథ ఛాయననుసరించియున్నది. ఆదికావ్యమగు శ్రీరామాయణము పితృభక్తి, యాశ్రితసంరక్షణము మున్నగునీతులనువలె, మృదుమధురముగాఁ బ్రియురాలు మందహాసముచేఁ గ్రేగంటిచూపులచేఁ గచకుచవిక్షేపణములు మున్నగు విలాసములచేఁ బ్రియుని మనము నొవ్వనిరీతిఁ దనయిష్టమును దెలియంజేయున ట్లీకావ్యము 'లోకములో నెంతధనికుఁడైనను వేశ్యాలోలుఁడేని నిక్కదరిద్రుఁడై మహావమానమునం బడి చెడు ననియు, మౌర్ఖ్యముచేత నేనియు భగవద్భక్తి గల్గినచో దరిద్రుఁడైనను భగవత్కటాక్షంబున నత్యంతైశ్వర్యసంపన్నుఁడగుననియు'—నిట్టినీతుల మనోహరముగ బోధించుచున్నది.

కావున రసికాగ్రణులు నీతిబోధకములును, రసవత్తరములును, సలక్షణములు నగునిట్టిమహాకావ్యంబుల గ్రహించి చక్కఁగఁ జదివి, కాకితములు మున్నగునవి చతుర్గుణితక్రయధనమునకు సైతము దొరకని ప్రకృత ఘోరయుద్ధసమయంబునఁ గూడ సంస్కృతాంధ్రభాషాపోషణబద్ధదీక్షు లగుటం జేసి వ్యయప్రయాసముల కోర్చి ప్రాచీనంబు లగు సద్గ్రంథంబులఁ బ్రకటించుచున్న బ్రహ్మశ్రీ, వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ గారికి మిగుల నుత్సాహంబుఁ గలుగంజేయుచు, గ్రంథవిషయవిమర్శనంబునఁ బురాతనాధునాతనగ్రంథరస వైలక్షణ్యముం గనుఁగొని, యుభయభాషాపాండిత్యముం బడసి యానందింతురుగాత యని యెంతయు ధీమంతులఁ బ్రార్థించుచున్నాఁడ.

శ్రీమదుత్పల. కౌశిక. వేంకటనరసింహాచార్యులు.

శ్రీ ర స్తు.

నిరంకుశోపాఖ్యానము

పీఠిక.

శ్రీభాషారమణీవిమృష్టపదరాజీవోత్తమాంగార్చ్యుఁ డా
ర్యాభామాపరిణేత సర్వజగదారాధ్యుండు మూర్తిత్రయీ
శోభాకందము కందుకూరినగరీసోమేశ్వరస్వామి లో
కాభీష్టంబు లొసంగుఁగాతఁ గరుణాయత్తైకచిత్తంబునన్. 1

సీ. పక్కిరాతేజిపై నెక్కినయభ్యాసి, చాణూరుఁ ద్రుంచినసత్యరాశి
సిరిమనోధనము మ్రుచ్చిలిన కన్నపుదొంగ, గొల్లచేడెలతోఁడుకోడెకాఁడు
భువనమంతయుఁగన్న పుత్రుఁగాంచినతండ్రి, స్వర్ణాంబరముఁగట్టు వన్నెబెట్టు
పౌరస్త్యభోగిపైఁ బవళించుసుఖవాసి, పరమపదం బేలుపాదుసాహి
గి. మానవుల కెల్ల నిజపదస్మరణమాత్ర, నైహికాముష్మికము లిచ్చునట్టిదాత
కందపురజనార్దనుఁడు భీకరవిరోధి, మర్దనుఁడు భక్తలోకంబు మనుచుఁగాత. 2

క. శతకోటికల్పవాటీ, శతకోటిద్యుతుల నవ్వుసతి గల్గినయా
చతురాస్యు నఖిలవిద్యా, చతురాస్యుఁ దలంతుఁ గావ్యసర్గంబునకున్. 3

సీ. చంద్రరేఖాసమాసంగరంగన్మౌళి, శోభితహారపక్షోజపాళి
శమదమాన్వితమనస్సమధూళిసుమధూళి, లసమాననానాకళాప్రతోళి
ప్రతిపక్షరాక్షసప్రాణానిలవ్యాళి, దీప్రానుకంపారసప్రణాళి
రాజీవగేహాసరస్వతీముఖ్యాళి, నతజనవ్రాతమానసమరాళి
గీ. రాజశేఖరచేతఃపయోజహేళి, సకలనిగమార్థకుసుమభాస్వన్మధూళిఁ
జిరకృపాలోకపోషితసేవకాళిఁ, గాళిఁ బ్రణుతింతు సుపదరింఛోళికొఱకు. 4

ఉ. ఏలికసానియై యనిమిషేందునిభాస్యల కాదరంబుతో
వాలికచూపులం బనులవైపులు దెల్పు సమస్తదేవతా
మౌలికఁ జంద్రజూటనులపాలికరాజదురోజపాళికం
గాళికఁ బాదసేవకశిఖావళకాళికఁ బ్రస్తుతించెదన్. 5

సీ. కొమ్ముపై సవతిఁ గైకొని నిల్చె నని నాథు, రొమ్ముపై నిల్చె నారూఢమహిమ
నఖిలలోకాధీశుఁ డగునాయకుని దెచ్చి, యిల్లటం బిచ్చి పుట్టింట నిలిపెఁ
దనపేరు మున్నుఁగా ననిమిషానులచేతఁ, బ్రణుతింపఁగాఁ జేసెఁ బ్రాణవిభుని
వినమజ్జనులఁ బ్రోవ నొనరించెఁ బతివాలుఁ, గన్నుఁ దామరలందుఁ గాఁపురంబు
గీ. చక్కదనమున నీరేడుజగములందు, సవతుఁ గాంచనిసుతుఁ గాంచె ధవునికరుణఁ
దలఁపఁ జెల్లదె గుణధన్యఁ గలుషశూన్య, సాధుమాన్యఁ గృపానన్య జలధికన్య. 6

శా. భూషామౌక్తికకాంతి దేహరుచితోఁ బోరాటమాడన్ మరు
ద్యోషారత్నకిరీటరుఘాటసుషమాయోయుజ్యమానాంఘ్రి ని
శ్శేషశ్రీ విరివమ్మిగద్దియ సమాశ్లేషింపఁ గొల్వుండు నా
భాషాదేవిఁ దలంచెదన్ రసలసద్భాషావిశేషార్థినై. 7

ఉ. చెక్కిటఁ బత్త్రవల్లరి సృజింపఁగఁ బూని మనోజకేళి నా
యక్కఱ దీర్పవే యనుచు నక్షరపంక్తి లిఖింపఁగాఁ దద
న్యక్కృతకైతవంబు హృదయంబున నారసి ప్రాణనాథుతో
నొక్కపిసాళినవ్వు నసలొత్తఁగ నవ్వెడువాణిఁ గొల్చెదన్. 8

ఉ. శుష్కవచశ్శిలాతతుల సూటిగఁ జూచి మహాకవిశ్రవ
శ్శష్కులికావిదారణము సల్పఁగ నేర్చినజాణలార మీ
ముష్కరతాసమున్నతికి మ్రొక్కెద నాయెడఁ జూపరాకుఁడీ
దుష్కవులార సాధుజనదూషణభూషణభూషితాత్ములై. 9

క. అని యిట్లు దేవతాప్రా, ర్థన మాపాదించి గురులఁ బ్రణుతించి పురా
తనకవుల నెంచి దుష్కవి, జనపశువుల నోసరించి సమ్మదమొదవన్. 10

వ. ఏ నొక్కమహాప్రబంధంబు సేయ నూహించియున్న సమయంబున. 11

సీ. శార్దూలచర్మమో జాళువాచేలయో, కాని నిద్దపుమేనఁ గట్టినాఁడు
కమనీయభస్మమో గంధచూర్ణమొ కాని, వాసనల్ వెదఁజల్లఁ బూసినాఁడు
ధవళభుజంగమో తారహారమొ కాని, మృదుతరగ్రీవ ధరించినాఁడు
తతజటాజూటమో ధమ్మిల్లమో కాని, పాలుపార నౌదలఁ బూనినాఁడు
గీ. చంద్రఖండంబొ పుష్పగుచ్ఛంబొ కాని, మూర్ధసీమ నతిప్రేమ ముడిచినాఁడు
జంగ మొక్కఁడు నిర్జితానంగమూర్తి, నిదురవోవంగ వచ్చి నాయెదుర నిల్చె. 12

క. నిలిచినఁ దచ్చరణాంబుజ, ములకు ననేకప్రణామములు సేసి కృతాం
జలినైన నన్నుఁ గని కో, మలవిళగభీరధీరమధురోక్తులచేన్. 13

వ. కవీంద్రా సమ సరసనిస్తంద్రంబుగా నీవు సృజింపంబూనినకావ్యకన్యకాలలామంబున

కుంకుమగా నాయురారోగ్యమహాభాగ్యంబు లొసంగెడు నమ్మం బరిణేతం జేయు మని
యానతిచ్చెఁ దదనంతరంబ. 14

క. తలతల మెఱచీఁకటితోఁ, దెల తెలవాఱంగ లేచి తెలియఁగ నవు డా
కలచందము నామనమునఁ, గలచందము నొక్కటైనఁ గడువేడుకతోన్. 15

ఉ. ముంగలనిల్చి సర్వజనమోహనదేహనవీనకాంతివిస్ఫా
రం గరుణానిరీక్షణపరంబుగ నీగతిఁ బల్కినట్టియా
జంగమసార్వభౌముని భుజంగమభూషణుఁ గా నెఱింగి యు
ప్పొంగి తరంగితప్రమదపూరితమానసపంకజుండనై. 16

ఉ. నామది నెప్పుడుం బ్రమథనాయకు నిష్టసుఖప్రదాయకున్
సోమకిరీటదానవసమూహశరారుఁ గృతీశుఁ జేయఁగాఁ
బ్రేమజనించు నాదరణపేశలుఁ డమ్మహనీయమూర్తి యే
మామకభాగ్యసంపదనుమాసముదంచితవామభాగుఁడై. 17

గీ. ఇచ్చి కృతికన్యకాసముద్వాహమునకు, శుల్కముగ నాయురారోగ్యసుప్రసిద్ధు
లిత్తునని యల్లుఁడగుటకు నిచ్చగించె, నింతకంటెను సౌభాగ్య మెందుఁ గలదె. 18

ఉ. కోమలవర్ణధామయును గోవిదసంస్తవనీయలక్షణ
స్తోమఫలాభిరామయును శుంభదలంకరణప్రసాధన
స్థేమయు నప్రతర్క్యగుణసీమయు నైనమదీయకావ్యక
న్యామణి నిచ్చి మంచుమలయల్లుని నల్లునిఁగా నొనర్చెదన్. 19

సీ. తలపై వియద్గంగ గలుగునిత్యస్నాత, కైలాసగిరిదుర్గ మేలునేత
త్రిపురంబు లాకకోలఁ ద్రెళ్ల నేసినవాఁడు, కందర్పుఁ గెల్చినయందకాఁడు
పాపరాఁ దాల్చినపయఁడు విక్రమరంహుఁ, గరిదైత్యుఁ బొరిగొన్నపురుషసింహుఁ
డంబుజాక్షికి దేహ మర్ధ మిచ్చినదాత, కలితసారుఁ గుమారుఁ గన్నతాత

గీ. మదవదరివరిద్రాణనోర్మండలాగ్ర, జాగ్రదసురాగ్రచరనిహింసనవిశాలు
శూలిరాజపరిష్కార్యశూలినామ, ధన్యుఁ డష్టాండుకాఁడె మత్కావ్యమునకు. 20

వ. అని యుద్దేశించి. 21

షష్ఠ్యంతములు.

క. దుస్సాధత్రిపురసుధా, భిస్సారిబలాతిరేకభిదానునకున్
నిస్సీమకామదోహిప, యస్సురధేనునకు నాశ్రితాధీనునకున్. 22

క. ధూపాయితగోపాయిత, పాపాయితదనుజసుకృతభాసితవనజా
టోప్పునకగజాపునకగ, చాపునకు కాసక్తభక్తసల్లాపునకున్. 23

క, రంగత్కరుణారసహృద, యంగమభృంగాయనను లతాంతాయుధమా

సాంగాయున కాశ్రితగిరి, శృంగాయున కపరిమేయశృంగారునకున్. 24

క. కటకాయితఫణికి శిఖా, గతశీతలఘృణికి నర్ధకాంతామణికిన్
కుటిలాఖిలవసుజగజ, స్ఫుటనకశౌస్త్రణికి దేవచూడామణికిన్. 25

క. ప్రేయస్సితగల్లునకున్, సాయకముఖవళితరాత్రిచరమల్లునకున్
గాయజగురుభల్లునకున్, మాయాభిల్లునకు మంచుమలయల్లునకున్. 26

క. కాశీపట్టణముఖ్యని, వేశన కవనీశసౌధవేశనను వియ
త్కేశునకుఁ గంధపురసో, మేశునకుఁ బ్రభానిరస్తహిమకాశునకున్. 27

వ. సముజ్జ్వలాలంక్రియాభిరామంబుగా నాసమర్పింపంబూనిన నిరంకుశోపాఖ్యానం
బనుకృతికన్యాలలామంబున కాజన్మకథ యెట్టిదనిన. 28

మ. అసహాయాపరిమేయదుర్జయబలాహంకారదుర్వారవై
రిసహస్రప్రతిసుప్రమారణచణోద్రేకాసివిద్యుత్స్ఫు
ల్లసనానంతరజాయమానమహితద్రాఘిష్ఠగర్జాఘనుం
డసమానాకృతి ధర్మశీలుఁ డమరా జత్యంతసంతుష్టుఁడై. 29

క. కొలువున్నయెడనుఁ దపని, ర్మలతేజము సూర్యతోడ మార్మలయంగా
పులహుఁ డనుమౌని నిర్గత, కలహుండు చనుదెంచె శిష్యగణసంవృతుఁడై. 30

క. చనుదేర నెదురు గాఁజని, మునిసింహుని నర్ఘ్యపాద్యముల సంతుష్టా
త్మునిఁ జేసి రత్నసింహా, సనమునఁ గూర్చుండ నునిచి సవిధక్షోణిన్. 31

వ. తాను నొక్కసముచితాసనంబునం గూర్చుండి ప్రసంగవశంబున నిట్లనియె. 32

సీ. ఆఱుశాస్త్రములందు నడిగినతా వెల్ల, నిదమిత్థ మని తెల్ప నెవ్వఁ డోపుఁ
దెలిసి ధర్మాధర్మములు పాలునీరు నే, ర్పఱచిన ట్లెవ్వఁ డేర్పఱుపనేర్చు
నమరాదికమనీయ మగుతపస్సామ్రాజ్య, పట్టంబు నెవ్వాఁడు కట్టుకొనియె
లోకంబునకు దురాలోకంబు బ్రహ్మైవ, లోక మెవ్వాఁడు సేయు లోకమందు
గీ. మీరు దక్కంగ నొత్రిలోకీరహస్య, కర్మమర్మవివేకజంఘాలదృష్టి
ఘాలలోచనపరభక్తిపారవశ్య, దళితకామాదిరిపువర్గకలహ పులహ. 33

క. ఒకవేదమొ యొకశాస్త్రమొ, యొకధర్మమొ యొక్కనయమొ యొకవినయంబో
యొకశమమొ యొక్కదమమో, సకలము నీయంద కలవు చాతుర్యనిధీ. 34

ఉ. ఓమునిసార్వభౌమ సుజనోత్పలశీతలధామ వాక్పణి
స్వామి తలంక నేము మది సందియ మొక్కటి విన్నవించెదన్
దామరసాక్షకీర్తనము తత్త్వరహస్యమొ యిస్సిగో యితం
డేమి తలంచె నిప్పు డని యెన్నకుఁడీ మిముఁ జాల వేఁడెదన్. 35

క. వ్యసనములలోనఁ బ్రథమ, వ్యసనము సంభోగకాంక్ష యదిదోషములే
మాస మనఁగ విందు నందుం, బ్రసరించినవాఁడు పాపబాహ్యుఁడు కలఁడే. 36

క. నా విని మునిశేఖరుఁ డో, భూవల్లభ వెఱవ నేల బుధసంస్తుత్యం
బీవాక్య మేమి యల్పమె, నీవడిగినయంత మోహనిర్ణిద్రుఁడవే. 37

చ. అడిగిన నేమి దోసమె సమస్తధరాతలనాథ కోరికల్
నుడువుల నున్నవే మనసులోపలఁ గాక రతిప్రసంగముల్
దడవనియంతమాత్రనె విదారితమోహుఁడె యీవిచారముల్
విడువుము వాగ్విశేషమును విశ్రుతవేషము మోక్షహేతువే. 38

క. కావున విచారమేటికి, భూవర విను సకలదోషములకు నిరాఘా
టావాసమౌనె కడుకరు, ణావేశధురీణచిత్తుఁడైన ధరిత్రిన్. 39

చ. కలరనుమీ మనోజశరకంపితధైర్యశరవ్యులై తలం
పుల వచనంబులం గ్రియల భోగనతీజనమంద యిచ్ఛ ని
చ్ఛలముగఁ బూని తిక్కనవిచారము దూరముఁ జేసియట్టి మొ
క్కలపుమనుష్యులుం బుధులు గాననిసద్గతిఁ గన్నవారలున్. 40

మ. అది యీజన్మమునందుఁ జేసినవివేకాయత్తసద్వృత్తసం
పదకా దోనరపాల పూర్వకృత మామాహాత్మ్యవిస్ఫూర్తి యెం
తదురాచారధురీణుఁ డైనఘనసంతాపంబు రాదేని య
మ్మదనారాతికృపావిపాక మది సంభావ్యంబు వాఁడేటికిన్. 41

వ. దీని కొక్కయితిహాసంబు కలదు చెప్పెద సావధానాంతరంగుఁడ వై విను మని
యిట్లు చెప్పందొడంగె. 42

కథాప్రారంభము.

సీ. కమలాకరము లౌటఁ గమలాకరము లౌట, జలజాతవిస్ఫూర్తి తెలియఁబడక
రాజమండల మౌట రాజమండల మౌట, కువలయప్రియవృత్తి వివరపడక
మాణిక్యచయ మౌట మాణిక్యచయ మౌటఁ, గ్రొత్తడాలుసెలంగ గుఱుతుపడక
యమరదీర్ఘిక లౌట నమరదీర్ఘిక లౌట, ఘనసువర్ణాబ్జత గానఁబడక

గీ. గోపురము లౌట మణిమయగోపురంబు
లౌట గురుసమున్నతి మెయిం దేటపడక
ద్వాపరంబున విలసిల్లుద్వాపరంబు
గరిమఁ దనరారు మాణిక్యపుర మనంగ. 43

శా. మాణిక్యక్రియమాణసౌధసుషమామాయాసరిత్త్రస్తకా
మైణాక్షీసహభీతిసంభ్రమభరవ్యాలోకమానాభ్రగా
క్షీణానర్గళహాసభావివళితస్ఫీతాంధకారక్రియా
మాణూభూత్సితాన్యపక్షతతికం బాపట్టణం బల్పమే. 44

సీ. వైడూర్యకల్పితద్వారదీప్తులు పుష్యరాగకవాటజప్రభలఁ బెనుప
మరకతకుడ్యసంపాతితదీధితి మహానీలవేదిశ్రీకి నెనరుఁ జూపఁ
బద్మరాగోజ్జ్వలప్రాసాదరుచి విద్రుమస్తంభకాంతుల మమతఁ బ్రోవఁ
వజ్రకుట్టిమశోభ వరమౌక్తికస్యందనచ్ఛాయ కేప్రొద్దు నట్టు సేయ
గీ. దీప్రగోపురగోమేధిక ప్రకాశ
మనుదినంబును దనకుఁ దో డభిలషించు
నిఖిలమణిసంపదలు నందు నెరయుకతన
మణిపురం బండ్రు దానినామము నృపాల. 45

క. గురుతరము తత్పురాంతర, ధరణీసురశాస్త్రకోవిదత్వం బాహా
గురుతరము గాదు వారెవ, గురుతరముం గాదు వారిఁ గూడి వచింపన్. 46

సీ. అత్యంతబాల్యంబునందె విశ్వామిత్రు, లాశ్చర్య మొందు శౌర్యంబుఁ జూపి
యుజ్జ్వలకాంతిచే నుగ్రధర్మ మడంచి, మహిజనాశ్రయసత్యమహిమఁ బొంది
యాజగమానితమగు మహావని నెల్లఁ బ్రోచు సమున్నతమగు రూఢిఁ జెలఁగి
యతులగంభీరత నంభోధి లంఘించి, గరిమ నలంకారకలితు లగుచు
గీ. స్వప్రగల్భతఁ బౌలస్త్యజయముఁ గాంచి, కుజనవారణలీలఁ గైకొని యయోధ్య
బలసమగ్రతచేఁ బట్టభద్రులైరి, రామవిభు పౌర యప్పురి రాజవరులు. 47

క. ఇచ్చెద నని సురశైలముఁ, దెచ్చియు శోధించి విలువఁ దీర్పఁగ నడుగన్
బుచ్చుకొనఁ దిరుగ నమ్మఁగ, నచ్చటఁ గలవైశ్యులందు నధముఁడె చాలున్. 48

క. అందరుదారుజఘన్యజు, లందఱు దారుణబలాఢ్యు లగుదురు ధృతిచే
మందరము లయ్యుఁ దెలియన, మందరము ల్వింత గావె మహిమండలిలోన్. 49

సీ. చెక్కుటద్దములపైఁ జిఱునవ్వు చినుకులు, వాఱ మోవి చలించుపాటఁ బలికి
కనుఱెప్ప లసనంచి కర్ణాంతములు దాఁట, నలుసాల నృత్యంబు దొలుకఁ జూచి
కొదమజక్కవపంటి గుబ్బచంటికెలంకు, గాన రా జిలుఁగుఁజెంగావి గప్పి
కచభారకుచభారకటిభారములచేతఁ, గాయంబు త్రైభంగికముగ నిలిచి
గీ. ప్రియవయస్యాభుజాసమర్పితకరాబ్జ, లగుచుఁ దమయిండ్లముంగిళ్ల నప్పురమున
విటులతో మాటలాడెడువెలవెలందు, లన్యవేశ్యలఁ గొలందులా జయింప. 50

ఉ. ఒక్కొకవేళ దేవపతియొద్దకు నారదుఁ డేగుదెంచి యా
జక్కవగబ్బిగుబ్బెతలచక్కఁదనంబును నాట్యవిద్యయున్
మక్కువసేఁతలున్ విటులమర్మ మెఱుంగుటలుం గణింపఁగా
గ్రక్కున దేవలోకగణిక ల్తలవంతురు సిగ్గుపెంపునన్. 51

ఉ. గండకు నేగుదెంచి విరిదండకు విల్వయొసంగి పుష్పకో
దండనిశాతమార్గణవిదారితభావముఁ జెందలే మయో
దండకు నీకు నోయబల దండము దండము దండ మంచు దో
ర్దండము లెత్తి మ్రొక్కుదురు ప్రక్కరిఁ గన్గొని పౌరపల్లవుల్. 52

గీ. ప్రకటకటకంబు పాదవిభ్రాజితంబు
నైనయగసంఘు మని చూచి యచలభావ
హైన్యమున నాగసంఘాత మంద్రు సుకవు
లచటిమదకుంజరముల నేమని నుతింతు. 53

క. మనసైన నీడుగుఱ్ఱముఁ, గనుఁగొనలే రచటిఘోటకములకు భువిలో
మన సైన నీడ్వ గా దా, యనఘునిరాఘాటజవసముగ్రతచేతన్. 54

క. ఒకకొన్ని మదికిఁ దోఁచినఁ, బ్రకటించితిఁ గాని యచటిబహువస్తుసమృ
ద్ధికిత శతపత్రసంభవు, నకు నైన గణింపరాదు నరనాథమణీ. 55

క. ఆపురమునందుఁ జేయుం, గాఁపురము సమస్తజనులుఁ గణుతింప బుధ
క్ష్మాపతి మతి రెండవభా, షాపతి సురశర్మ కర్మసౌష్ఠవగురుఁ డై. 56

శా. చాతుర్వైద్యపరాయణుండు బహుశాస్త్రగ్రంథనిర్ణేత వి
ఖ్యాతాచారధురంధరుండు హరిపాదాంభోజసేవాకళా
సాతత్యప్రథితుండు లక్షణవిరాజత్కావ్యసత్క్రియా
ద్వైతీయీకసరోజసూతి యతఁ డేతన్మాత్రుఁడే భూవరా. 57

క. పరకాంతాముఖదోషా, కరకాంతిస్పర్శనమునఁ గడుమొగుడుచు నా
ధరణీసురు నేత్రంబులు, సరసీజము లన్నమాట సహజము గాదే. 58

శా. శిష్టత్వంబున వేదశాస్త్రపఠనశ్రీచేత నాధాతకుం
దృష్టింపంగ నశక్యుఁడైన ధరణీదేవోత్తమున్ శ్రౌతని
ర్దిష్టాచారధురంధరత్వమున నార్త్విజ్యంబు సల్పంగ న
గ్నిష్టోమాదులు సేసి నాతఁడు భువిన్ గీర్వాణసంతుష్టిగన్. 59

మ. అతిభక్తిం గృహిణీలలామము పదవ్యాసంగచంగాత్మ యై
ప్రతివారంబును భక్ష్యభోజ్యములు సంపాదించి వడ్డింపఁగా

నతిథుల్ భోజన మాచరించి సుఖులై యాశీర్వదింపంగ నా
చతురాస్యాన్వయవార్ధిచంద్రమునకున్ సంతోష మెంతో యగున్. 60

ఉ. ఎంత కృపావిపాకభర మెంతనిరంతరధైర్య మాదరం
బెంత వివేక మెంత భయ మెంత ససంభ్రమభావ మెంత యా
శాంతమనస్కమౌళికి నిశాంతముఖం ధరణీసుపర్వు ల
శ్రాంతము భోజనోత్సవము సల్పుతఱిన్ గణనాధికంబుగన్. 61

సీ. అభ్యాగతారాధనాపాద్యమానార్ఘ్య,పాద్యపాథఃపూరపంకిలంబు
భోజనానంతరభాజనస్రుతఘృత,స్వచ్ఛసుధుధ్రవపిచ్ఛిలంబుఁ
బరిశీలితాగమోపన్యాసపరశిష్య,బృందవాక్సందర్భతుందిలంబుఁ
గాంచనవేద్యలంకారచూర్ణాయిత,ప్రకటితకర్పూరసికతిలంబు
గీ. దేవపూజావసరసముద్దీప్యమాన, చారుమణిరంగవల్లికాశర్కరిలము
మహిప నుతిసేయఁ జెల్లదే యహరహంబు, నాతనిగృహంబు సకలభాగ్యావహంబు.

క. అల రెండువేలజిహ్వలు, గలవానికి నైనఁ దరమె గణుతింపఁగఁ ద
జ్జలజాసనకులజార్చిత, కలమాన్నసమోదవేదగర్భశ్రేణిన్. 63

క. అది యెంతైనను గలదో, కదనజయాధార తజ్జగన్నుతమహిమా
స్పదచరితుఁడు సుతిహీనత, మదిచింతిలు చెంతివారు మానరుసుమ్మీ. 64

గీ. విప్రుఁ డింటికి వచ్చిన విమలభక్తి
నన్నదానాదు లొసఁగి నెయ్యమునఁ జేరి
యయ్య పుత్రులు మీకెంద అనుట గాని
యితర మేమియు నడుగఁ డాక్షితిసురుండు. 65

సీ. నందనుం డాత్మాభినందనుండై ముద్దు,మాటలఁ గరఁగింప మలయువారిఁ
దనయుండు సముదంచితనయుఁడై చదువ నా,గమపురాణాదులు గఱపువారి
సూనుండు వాక్యప్రసూనుఁడై పెద్దలఁ, బూజింపఁ వేడుకఁ బొందువారిఁ
నాత్మజుం డధికరూపాత్మజుండై భార్య,యును దాను మెలఁగంగఁ దనరువారిఁ
గీ. జూచి హరికృష్ణ బ్రహ్మాదిసుతులఁగాంచి, నట్టి త్రైలోక్యగురుని దేవాధినాథు
నిన్ను సేవించువారికి నిస్తనూజ, భావమా యంచుఁ జింతించు బ్రాహ్మణుండు. 66

ఉ. ఏమిజపంబుఁజేసిరొకొ యేమి తపంబొనరించిరొక్కొ యే
మేమి సపర్య లార్యతతి కిచ్చిరొకో జగదేకపూజ్యులై
తాముఁ దనూజరత్నములఁ దామరతంపరయై చెలంగువా
రీమహిఁ దొల్లి యంచు నుతియించు మహీసురుఁ డాత్మలోపలన్. 67

ఉ. ఓరమణీమనోభవ సమున్నతదుష్కృతదావపావకా

సారము పుత్త్రుఁ డాప్తవనచైత్త్రుఁడు గల్గమి నంచ లేనికా
సారమువోలె నాసరసిజప్రభవాన్వయవార్ధిచంద్రసం
సార మసార మై మిగుల సన్నుతి కెక్కఁ కపోయె దుస్థితిన్. 68

మ. నరలోకంబునఁ గల్గుతీర్థముల మాన్యప్రక్రియం గ్రుంకనీ
నరకక్లేశనివారకంబు లగునానాక్షేత్రముల్ మెట్టనీ
యురరీకారముతోడ యజ్ఞములు వేదోక్తంబుగాఁ జేయ నీ
పురుషుం డాత్మజహీనుఁడై సుగతికిం బోనేరఁ డుర్వీశ్వరా. 69

సీ. సిద్ధాంజనము వేఱె సిద్ధింపవలయునే, పుత్త్రుండు గలిగిన భూవరేణ్య
సురమహీజము వేఱె దొరకంగవలయునే. తనయుండు గల్గిన మనుజనాథ
యమరరత్నము వేఱె సమకూఱవలయునే, తనయుండు గల్గిన ధారుణీశ
దైవధేనువు వేఱె దక్కఁగవలయునే, సూనుండు గల్గిన మానవేంద్ర

గీ. సుతుఁడు గల్గినఁ బరలోకసుఖముఁ గాంచు
నాత్మజుఁడు గల్గఁ గుల మెల్ల నతిశయిల్లుఁ
గొడుకు గల్గిన ఋణశుద్ధిఁ బడయవచ్చుఁ
బరమసుఖకారణము తనూభవుఁడు సువ్వె. 70

క. కొడుకులు లేనిమనుష్యుఁడు, విడిముడి గలఁడైనకంటె విశ్వములోనన్
గొడుకులు గల్గిన మనుజుఁడు, బడుగైనను మేలు కుముదబంధుకులీనా. 71

క. కావునఁ దనయావాప్తికి, భావమ్మున నమ్మహానుభావుఁడు ధరణీ
దేవుఁడు నతగతిశ్రీయో, పావల్లభు దూఱ నతనిస్వప్నమునందున్. 72

ఉ. ఓనియమానుషంగ భవనోన్నతభాగ్యతరంగ దీనర
క్షానిపుణాంతరంగ సుతుఁ గాంచెదు చంచదుపాయశాలి భా
షానతసర్వమాళి హితసారసహేళి నటంచు నిందిరా
ప్రాణసఖుం డొసంగె ఫలరాజము నద్భుతదివ్యతేజమున్. 73

వ. ఇట్లిచ్చిన. 74

మత్తకోకిల. లేచి యాంతను మున్నె మేల్కని లీల నాస్యపదద్వయీ
సేచనాదులు దీర్చి ధౌతపుఁజీరఁ గట్టి రయంబ కా
లోచితం బగుగేహకృత్యము లోలిఁ జేయుసతీమణిన్
జూచి యిట్లను వింటివే యిఁకఁ జోద్యపుంగల యంగనా. 75

ఉ. ఓకలకంఠకంఠి జలజాంబకుఁ డాదరపూర్ణచిత్తుఁడై
నాకలలోన వచ్చి నలినప్రభవాన్వయు చింత యేటికిన్
నీకొకపుత్త్రుఁ డార్యమహనీయచరిత్త్రుఁడు గల్గు నంచు ల

స్త్రీకుచగంధలిప్త మగుచేత ఫలం బొక టిచ్చె నావుఁడున్. 76

క. మనపాలిట నున్నాఁ డా, వనరుహలోచనుఁడు లోకవంద్యుఁడు లేకుం
డిన వచ్చునె దయ నిట్లీ, చ్చునె పక్వం బైనఫలము సుతఫల మనుచున్. 77

ఉ. ఓసరసీరుహాసనసులోదధికల్పమహీజ భక్తర
క్షాసముదగ్రమానసుఁడు శౌరి దయాగుణహారి మీ నిది
ధ్యాసకుఁ జాల మెచ్చి వరదాన మొసంగె నొసంగఁ జెల్లదే
దాసులఁ బ్రోచుచింత మురదానవహంతకు నేఁడు వింతయే. 78

సీ. అన్నచేఁ బరిభూతుఁ డగుదైత్యుఁ గాచిన, శరణాగతత్రాణపరిచయంబు
మకరపీడిత మైనమదవంతిఁ బ్రోచిన, యార్తరక్షాసముద్యమనిరూఢి
తండ్రి నిర్బంధింపఁ దనయు రక్షించిన, భక్తలోకాధీనభావరేఖ
రారాజువలన ధర్మజు నుద్ధరించిన, యాశ్రితపక్షపాతానువృత్తి

గీ. మఱచెఁ గాఁబోలు ననుచు నవ్వారె సమస్త, జనులు నపత్యదురితదుస్సహసమీర
సముదయోద్ధూతచేతోంబుజాతలగుచు, నీతు మిముఁ గానకున్న నోనిర్మలాత్మ. 79

క. అక్కమలాక్షుం డాద్యుఁడు, ఎక్కడఁగఁ బోషకులు గలరె తలపోయంగా
నిక్కాల నిక్కాల సందియ, మొక్కింతయు లేదు కోర్కు లొనఁగూర్చుఁజుండీ. 80

చ. అని యనిరోధబోధమహిమాన్వితమానస గాన యాపుళ
ద్వనజదళాక్షి భర్తఁ గలవాక్కులనంబునఁ దేర్చి మించి య
త్యనుపమితాన్నదానవిభవాతిశయంబున విప్రకోటులన్
దనుపుచు నెప్పటట్ల సముదగ్రత నుండఁగఁ గొన్నినాళ్లకున్. 81

క. శరణాగతిభరణాయతి, కరుణారతుఁడైన దనుజఘస్మరుకృపచేఁ
దరణి భరియించు ప్రాగ్దిశ, కరణిన్ భూసురునితరుణి గర్భముఁ దాల్చెన్. 82

క. నలుపెక్కెం జనుముక్కులు, తెలుపెక్కెన్ జెక్కు లారు తీరువహించెన్
బలిసె నునుగౌను శశికళఁ, గెలసెన్ నెమ్మేన గమనఖేలన మొలసెన్. 83

గీ. వామలోచన మధ్యంబు లేమిచేతఁ, జాల కృశమై రమామనస్స్వామికరుణ
గలిగి నప్పుడె యభివృద్ధిఁ గనియె నౌర, హరికటాక్షేక్షు దారిద్ర్యహరణదీక్ష. 84

గీ. పొలఁతు లెల్ల మెచ్చ భూమిభృత్సారంబు, సంగ్రహించె విప్రసారసాక్షి
యద్దిరయ్య వింత యాఁడురాజకంబు, నిర్వహించె సతు లఖర్వమతులు. 85

మ. హృదయేశ ప్రమదంబుతోఁ గుచయుగీహారాళినీలత్వసం
పదతో నాననపద్మపాండిమముతోఁ బ్రస్తూయమానాంగరా
గదుకూలాదిజుగుప్సతో జడిమతోఁ గార్శ్యంబుతోఁ బ్రావృడం

బుధకల్పలతాగర్భ ముద్ధురాపూర్ణత్వముం జెందఁగన్. 86

క. అమృతపయోధిలలామం, బమృతకరుం గాంచినట్లు హరికృపవలనన్
సుముహూర్తంబున భూసుర, రమణీరత్నంబు పుత్రరత్నముఁ గాంచెన్. 87

క. వైదికశేఖరునకుఁ బు, త్రోదయకాలమ్మునందు నుద్భూతములై
మేదురపులకాంకురములు, మోదాంభంబునకును మొలకలవోలెన్. 88

వ. ఇట్లపరిమితసంతోషసంతర్పితాంతఃకరణుండును సంభృతసముదాయసమానేయసముపరత
కరణుండును తనయోత్సవసమాలోకనోత్సాహసాహచర్యసమాయాతసమీపగ్రామ
సకలగోత్రామరసన్నిధిసంజల్పితహరిప్రసాదప్రసంగుండును గలితకర్పూరతాంబూల
దానసంతోషితసామంతసీమంతినీపురంధ్రీజనపరంపరానిరాఘాటకోలాహలశ్రీప్ర
సాధితగృహాంగణరంగుండును భూరిదానచణుండును నై పెన్నిధానంబుఁ గన్నపేద
చందంబున మేఘోదయంబుఁ గాంచినమయూరంబుకరణి కోమలవలాహకంబుం
గనుంగొన్నచాతకంబుకైవడి హరిప్రసాదంబు నాలోకించుయోగీశ్వరునిపోలిక
నభినవభానుబింబంబు వీక్షించుకమలాకరంబువిధంబునఁ బూర్ణచంద్రు దర్శించుకల
శాంబుధితెఱంగునఁ జరోవరంబు నిర్వర్ణించుతర్షకునిమాడ్కి ఫలితసహకారంబు నిధ్యా
నించురాజకీరంబువడువున ప్రియనందన సందర్శనానందకందళితుందిలహృదయార
విందుండై యావిజ్ఞానస్వచ్ఛందుండు జాతకర్మంబు యథాశాస్త్రంబుగా నిర్వర్తించి
తదనంతరంబ. 89

గీ. పదిదినంబులు సూతకప్రాప్తిఁ గడపి, పదునొకండవనాఁ డఘాపహజలాభి
షేక మొనరించి బాంధవనైకపరివృ,తాత్ముఁడై యుండు నతనితో నవనిసురులు. 90

మ. అశనప్రగ్రహదానధర్మసురశర్మాకర్మసంపన్న పం
చశరాకారుఁడు నీకుమారుఁడు వచస్సంభారదుర్వారుఁడై
విశదానర్గళశేముషీమహిమచే వేదాదివిద్యానిరం
కుశుఁ డౌనన్న నిరంకుశుండె యనియెన్ క్షోణీసురుం డాఖ్యయున్. 91

క. ఈరీతి నమ్మహీసురుఁ, డారూఢచరిత్రపాత్రుఁ డగుపుత్రునకున్
బేరోలఁగ వాణిముత్తెపుఁ, బేరోలఁగిన కీర్తి బుధులు పేరుకొనంగన్. 92

క. అన్నప్రాశన చౌలము, లున్నతిఁ గావించెఁ జేసె నుపనయనము వి
ద్వన్నుతుఁ డెసఁగఁ దనూజున, కన్నలినాసనకులీనుఁ డాగమసరణిన్. 93

మ. చదివించెం ద్రయివాక్యముల్ గఱపె శాస్త్రంబుల్ పఠింపించె సా
మ్యదవిస్ఫూర్తిశుభం గవిత్వము రచింపంజేసె గానక్రియా
విదురుంగా నొనరించె వైదికకులావిఖ్యాత నాకారసం
పదుపేతం గుణధన్యఁ గన్యఁ గరమొప్పం జేసె నుద్వాహమున్. 94

గీ. ఆనిన ధని ధర్మశీలుఁ డోమునివరేణ్య, విప్రతనయుండు వేదాదివిద్యలందుఁ
జతురుఁడై మించె నట్టి శైశవమునందె, యద్భుతంబందెఁ దద్వార్తలానతీవె. 95

శా. గంధర్వీకృతశృంగిరాజ సురగంగానద్ధకేశా మన
ద్గంధర్వీకయశోవిపాక కరుణాధన్యావలోకా లస
త్కంధిస్థాపితకాలకూట వినమద్దైత్యారిఘాట ప్రమా
దాంధంభావుక సింధురాసురరిపుప్రాణోపహారాస్పదా. 96

శా. కార్ష్ణిబంధురకంకమన్మథదిధక్షానక్షపీక్షా శిఖా
తార్ష్ణ్యజ్వలదంబకజ్వలనసిధ్యత్పావనసేవా కళా
తార్ష్ణ్యావ్యస్తవగమ్యవాంఛితనితాంతస్వాంతమందారకా
పార్ష్ణిస్థానవిభాసమానమధుహబ్రహ్మాదిబృందారకా. 97

క. కవిత్వముఖకేళివసనం, భవిత్వవచ్చకుసుమపూజ్యపదయుగవమున
స్నవిత్వహారిణాంకలోచన, భవత్వష్టాహరణచణ కృపాపరిపూర్ణా. 98

పంచచామరము. చరాచరాదరానుషక్త సాధులోకవజ్రపం
జరా జరానిరాసిదేహ సత్యనిత్యవాక్ప్రియం
కరా కరాళరాక్షసాపకార క్షాహనక్రియా
పరా పరాశరాదిమౌనిభక్తియుక్తితత్పరా. 99

గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధలబ్ధవర్ణవర్ణనీయకవిత్వాధారేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమాన సకలవిద్వజ్జన విధేయ రుద్రయనామధేయప్రణీతం బయిననిరంకుశోపాఖ్యానం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

నిరంకుశోపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము.

శ్రీపతిసాయక సుమన
స్త్రీపద నిర్ఘాతశమనసింధురవరదై
త్యాపహ హిమవద్భూభృ
ద్భూపాలసుతేశ కందపురసోమేశా. 1

గీ. అవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామారిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పల్కె నాభూవరేణ్య, శేఖరునితోడ నవనవైచిత్రి మెఱయ. 2

క. వినుభూపాల ధరాసుర, తనయునిమహిమంబు లెన్నఁ దరమా విద్యా
వననిధి హరివరలబ్ధుం, డనఘాత్ముఁడు తొల్లిజన్మమం దని తెలియున్. 3

సీ. వేదముల్ ద్రుహిణాననోదయం బగునాఁటి, కొదువఁ దీర్చుకొనుటకొఱకు వచ్చె
నన శాస్త్రములు వాని వెనువెంట నంటును, సందియంబులు దీర్చుకొందు మంచు
వచ్చెనో యనఁగను వానివెఁక నె పురాణములును సంశయాంశములు వీడ
వచ్చెనో యన వరగుణప్రౌఢిమ, తావచ్చి ప్రౌఢగాఁ దలఁచె ననఁగఁ

గీ. జనువఁజూడఁగ విన మది కొదువునంత, వేదశాస్త్రపురాణాదివిద్యలెల్లఁ
దనకె హరిలబ్ధ మగుచట్టిజనవమహిమ, వాని కేమిటఁ గొదు వెన్న వశమె భూప. 4

క. అదిగనుక నన్నివిద్యలు, పదఁపడి చతురత్వ మొందెఁ బాల్యమునందే
మొదల హరిమహిమ వానికిఁ, బిదపన్ హరిజన్మబలము పెనఁగొనె నట్టులన్. 5

చ. ఉడుపతిజూటజూటసరిదుద్యదభంగతరంగనిస్వనా
జడిమపరాభవిష్ణుతరశబ్దసమగ్రత నాఱుశాస్త్రముల్
తడయ కుపన్యసింప విబుధప్రకరంబులు వచ్చి సందియం
బడుగవలేదు ధీకృతికి నర్హులు లేరు ధరాతలంబునన్. 6

క. ఈరీతి నతఁడు విద్యా, పారీణత సంగ్రహించి బాల్యమునందుఞ్
జారుతరకీర్తి దిక్కుల, నాహాశిఁగఁ బర్వఁజేయు నాసమయమునన్. 7

ఉ. భూవలయంబునం గలుగుభూసురసంఘము లేగుదెంచి వి
ద్యావిభవంబు చూచి యితఁ డంబుజహాసనమూర్తి గాక భూ
దేవకుమారుఁడే యని మదిం దలపోయఁగ నంతలోపలన్
యౌవన మంకురించె వసుధాదివిజప్రకుమారమౌళికిన్. 8

గీ. బాల్యసంపూర్ణభావంబు పాయఁబోయెఁ, దరుణయౌవనలక్ష్మి నర్తనము సూపె
నధికతరమైన తెంతీసేనంతలోనె, చిత్తరముఁ జూపుపాతరకత్తె వోలె. 9

సీ. తొలుతఁ దుమ్మెదలతోఁ దులదూఁగు నెఱికురు, లేరీతి నుండుఁ గౌమారవేళ
మునుపు తామరలకు మొనఁజూపుతెలికన్ను, లేవిధంబున నుండు యౌవనమున
మొదలఁ జందురునందుఁ గొదువ లెన్నడు నాస్య, పద్మ మేగతి నుండుఁ బ్రాయమునను
మున్ను బంగారు పెంపు హసించుదేహ మే, వైఖరి నుండు మేల్వయసునందు
గీ. నీవె తలఁపోసి చూడుమకొమ్మ వివేక, శీలు నే వర్ణనము సేయఁ జాల వాని
మహితసౌందర్యలీలల మన్మథుండు, యక్షరాజాత్మజుండు జయంతుఁడందు. 10

ఉ. ఆతరుణావనీసురుఁ డొకప్పుడు వీథికి రా విలాసినీ
వ్రాతకఠోరధైర్యకుధరంబులు తుత్తుమురై చనం దయా
ర్ద్రేతరవృత్తి నేయునతఁ డింటికిఁ బోవ నిరస్తచాపుఁడై
చేతులు తీయఁగా మరుఁడు సెజ్జపయిం బడు భూవరోత్తమా. 11

ఉ. చక్కనివాఁడునై మిగులఁ జన్నతికెక్కిన యౌవనంబునై
దిక్కులఁ బిక్కటిల్లుజగతీసురతేజమునై తలంప నే
యక్కఱ లేనికాఁపురమునై నధరాసురసూనుఁ డెంచఁగాఁ
జక్కెరవింటివాని సెకసక్కెము లాడఁడె భూవరాగ్రణీ. 12

ఉ. ఆరమణీయయౌవనవయఃపరిపాటి నతండు వైదికా
చారముఁ గట్టిపెట్టి బహుశాస్త్రపురాణపరిశ్రమంబు ని
స్సారముగాఁ దలంచి విటచర్యకుఁ జిత్తముఁ జేర్చె దుష్క్రియా
శూరత కెట్టివార లెడసొచ్చుటఁ గంటిమొ వింటిమో నృపా. 13

క. రాజా యేమని చెప్పుదు, నాజగతీసురుని మొదలియణువవను ధా
త్రీజనులు రోయునప్పటి, యోజన కాశ్చర్యమయ్యె నొకపర్వతమై. 14

చ. ధరణిసురాత్మజుండు గుణధన్యుఁడు వీఁ డని పెద్ద లెన్న నా
దరణముతో నుతింప సముదంచితకీర్తిసమృద్ధి నంత శే
ఖరమగు నెల్ల నంత ఘనకల్మషవృత్తికిఁ దెచ్చెఁ జూడుమా
పురుషులభాగ్యముల్ జిగురుఁబోణులచిత్తము నెట్లుమాఱునో. 15

సీ. వదులునీర్కావిదోవతులు గట్టుట మాని, వలిపెంపుఁజల్వదోవతులు మురిగె
దళముగా గోపిచందనము వెట్టుట మాని, తిరువణి కొనగోర దిద్దఁ జొచ్చె
గడితంపుమేలుపచ్చడము గప్పుట మాని, దుప్పట్లు పైకాలుఁ గప్పఁ దొడఁగెఁ
బ్రతివారపంచాంగపఠన సేయుట మాని, కొక్కోకశాస్త్రంబు గొణఁగఁ దివిరె
గీ. బ్రహ్మకులవర్యసాహచర్యంబు మాని, చేరి కాముకసంసర్గ సేయఁ బూనె
సమిధలకు నేడకేడకేఁ జనుట మాని, తొడఁగె నేప్రొద్దు లంజమందులకుఁ దిరుగ. 16

సీ. అటువంటివాఁడు గాఁ డతఁ డంచుఁ బరు లెంచ, నెఱుఁగరాకుండఁగఁ దిరిగితిరిగి
వినఁగలఁ డీమాట యనుచు సందేహింపఁ, గడల సంశయముగా నడచినడచి
కాఁబోలు నని విన్నకన్నవా రెన్న, నేర్పునఁ గని యానలు వోయివోయి
తప్పు దాతఁడు విటధర్మంబువాఁ డనఁ, జతురకాముకవృత్తి జరపిజరపి
గీ. చలి విడిచినాఁడు నాఁటికి జగ మెఱుంగ, నతఁడు మెలఁగంగఁ దొడఁగె నౌరా యనంగ
శాస్త్రిపారీణతాసముజ్జ్వలభుజంగ, తత్త్వ మితనికి ఘంటాపథం బనంగ. 17

చ. పరువడి మిత్రసంతతికిఁ బంచశరోపనిషద్రహస్యముల్
నిరతముఁ జెప్పుచుండుఁ గమనీయతరస్వరమాధురిన్ సవి
స్తరసురతాగమైకపథచారి యనన్ విటుఁ డయ్యె మేలుగా
ధరణిసురాత్మజుండు నిజధర్మముఁ దప్పఁ డొకింతయేనియున్. 18

ఉ. చూపులు వారకామిల నొక్కపుగుబ్బలపై దువాళపుం
గోపులు సూప రూపమునఁ గోయిలమూఁకలఁ బచ్చవిల్లుఁబూఁ
దూపులు దాఁచి దేహలతతో విహరించెడుమారుఁడో యనన్
మాపులు గాఁగ భూసురకుమారుఁడు నిచ్చలు వచ్చు పెఠకిన్. 19

సీ. చల్లడ మామీఁదఁ జలువఁబట్టినదట్టి, సలివంపుదుప్పటి దానిమీఁద
మొల జముదాళి చాయలపిడియంబు చేఁ, బడగసూరియుఁ జిల్లబటువు చేతఁ
దనువున మంచిగంధము దానిపై గంధ,పొడి యందుమీఁద కప్పురపురజము
వలకారి సిగతాయెతులు దానిపై జాజి,విరు లందుపై నొంటిపేరరుమాలు
గీ. మీఱు ఘనసారతాంబూలసౌరభప్ర,వాహవహగంధవాహప్రరోహమోహ
వశవిశాలేక్షణాజనస్వాంతుఁ డగుచు, రాత్రులఁ జరించుచుండు నాబ్రాహ్మణుండు.

సీ. జాతినవేంద్రుకల్ సవరించికట్టిన, పసిఁడివ్రాఁతరుమాలు దుసికిలంగ
నిదురచాలమి మాంద్యమొదవఁ జూచెదుకన్ను, లరవిరికెందమ్మివిరులు దాల్ప
వాఁడుఁ జూపించలేఁతవాతెఱ పలుదాఁకి, జిలుగు టెండలఁ జిమచిమయనంగ
వలిపెదుప్పటి వల్లెవాటు జాఱి యొయారి, చిటులుగందపుఁబూఁత చెలువమమర

గీ. మారశాస్త్రాధికారదుర్వారవార, వారిజాస్యాతిపారస్యవచనరచన
కృతపరిరంభసంభోగకేళిఁ దేలి, పిదప కేతెంచు నేపటివేళ నతఁడు. 21

ఉ. చూపఱవుట్టునప్రమితశోభితమూర్తికపద్మరాగముల్
తాపఁగ జేసినట్టిజిగిపంతపుమిద్దియలందు నక్షవి
ద్యాపటిమంబు సూపు వెలయాండ్రను దాను వినోదలీలఁ బా
రా పది వచ్చి యిత్తిగ దుగా యని పన్నిన ముగ్గడించుమన్. 22

సీ. కోనమచందురుపంటినుదుటఁ గస్తురినామ, మొఱపు మించఁగ దిద్దు నొక్కరితనుఁ
జిమ్మచీఁకటి గ్రమ్ము క్రొమ్ముడి గొజ్జంగ, లొనరఁగాఁ దుఱుము వే ఱొక్కరితను
జక్కవకవవంటిచన్నుల హారంబు, లొయ్యఁగా దిద్దు నొం డొక్కరితను
మించుఁదీఁగెను మించుమేనఁ గిప్పురగంధఁ, మొప్పగా నలఁదు మఱొక్కరితను
గీ. నొకతె చెక్కులపై మకరికలు వ్రాయు
నొక్కతెను మెల్ల జడ త్రిలు చిక్కుఁ దీయు
నొక్కపని యెప్పుడును గల్గియుండుఁ గార్య
భరము లే దనఁగూడ దాబ్రాహ్మణునకు. 23

క. వారాహము వారణగిరి, వారాన్నిధి వారణాశి వారణవరదుల్
వారాంగనాజనస్మృతి, నారూఢి స్మరుపఁ డాతఁ డనఘుఁడువోలెన్. 24

సీ. నిగమశాస్త్రంబులు నేర్పినగురువుఁగ, న్గొన నెన్నఁడును లేనికోప మెత్తుఁ
దీర్థయాత్రాపరాధీనులఁ గనుఁగొన్న, మది నెన్నఁడును లేనిమంట పుట్టు
వైదికాచారప్రవర్తిష్ణు వీక్షింప, నిల నెన్నఁడును లేనియేవ గలుగు
శమదమాదికుఁ ద్వైనసన్యాసిఁ గనుఁగొన్న, మును మెన్నఁడును లేనికనరు దోఁచు
గీ. సంధ్య యన్న శిరోవ్యథ సంభవించు, భస్మధారణ మన్నఁ దీవరము వోడము
దేవపూజావిధానంబుఁ దీర్చు మన్న, నేత్రబ్రమ యయించు నాబ్రాహ్మణబ్రువునకు. 25

సీ. తలిదండ్రులకు సమ్మతంబుగా నతిథిస, త్క్రియ యటంచు నొకింత గిలుబుఁ జేయఁ
బొరుగూళ్లఁ గలమాన్యభూముల ధాన్యంబుఁ, గ్రియవెట్టి విడుమఁ బరిస్వరంబుఁ
దనపైఁ బరామర్శ దప్పియుండు నెపంగి, దోడ్డసొమ్మైన దొంగిలించు
నప్పుచెల్లింద్రపై నాదరంబులు సూపి, యరణముల్ గొనిపోయి యపహరించు
గీ. బలపమును గత్తియును బూని ప్రజలయిండ్లఁ, గన్నవెట్టిని దొక్కటేకాని కొదవ
కపమదుర్వృత్తు లన్నియుఁ గఱచె నతఁడు, లంజతల్లులచేతిచుల్ల టకుఁగాఁగ. 26

వ. మఱియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము 27

గీ. అఖిలనారాంగనామనోహారివిహారి, నరితుఁ డౌనైన నందులో నిరుపమాన
గానపరిణతచంపకగంధి యనెడు, వాలుఁగంటికి మిక్కిలి మేలువాఁడు. 28

క. మగఁడేల చంద్రుఁ డేటికి, మరుఁ దంకుర మేమి పనికి మనుజేశ్వర యా
తరుణి కడగంటఁ గాదే, పురుషులధైర్యంబు లేదు పొమ్మనిపింపన్. 29

చ. అమృతరసంబు లుట్టిపడ నాలతిఁ జేసినవీణెఁ గోపలన్
దుమదుమగా వచోమహిమ దోఁపఁగ గీతముఁ బాడుచున్న న
క్కమలదళాయతేక్షణ నఖంబులఁ గిన్నర మ్రోయఁ జేసినన్
దమకము పుట్టుచుండ జనతాహృదయంబులు ఱాతఁ జేసెనే. 30

చ. పలుకక యుండెనేని శితపంకజలోచన యాదరంబు పైఁ
జిలుకక యుండెనేని విటశేఖరులన్ గరుణావిదూరుఁడై
యలుగులపాలు సేయు విషమాస్త్రుఁడు తత్తరుణీలలామ లో
నలుగుట కాదు ప్రాణముల కల్గుట దేహవిసర్జనార్థమై. 31

క. అది గనుక దివిజవేశ్యల, సదనంబుల నున్నమానిసంతతితిలఁ పుల్
గుదిగుంపులు చేసి మథిం, పదె యవకాశంబు గలుగ స్వర్గమునందున్. 32

సీ. వాలుఁగన్నులచేత వలలఁ బెట్టుటె కాక, యభ్యసించిన దొక్క యదటుఁ జూపు
ముఖచంద్రరుచులచే ముల్లు పెట్టుటె కాక, సంతరించిన దొక్క వింతనవ్వు
బటువుగుబ్బలచేత భ్రమలఁ బెట్టుటె కాక, సంఘటించిన దొక్క జాఱుఁ బైట
వెలిద్రొక్కు సిగ్గుచే వెతలఁ బెట్టుటె కాక, యలవరించిన దొక్క కులుకుఁ బలుకు
గీ. గాఢయౌవనమున గాసిపెట్టుటె కాక, నేర్చుకొన్న దొక్క నెఱతనంబు
తరుణివిభ్రమంబుఁ దలపోయ శక్యమే, ధాతకైన వానితాతకైన. 33

సీ. సాహిత్యమార్గంబు చౌకఁ జేసిననాఁడు, సంగీతమునఁ బ్రీతి సల్ప నేర్చు
సంగీతవైఖరి సమ్మతింపనివేళ, నింపుగా వీణవాయింప నేర్చు
వీణావిరావంబు వెగటువోఁ దినయప్డు, సొగటాలవేడుక చూప నేర్చు
సొకటాలపైఁ గోర్కి సుదకు వచ్చినయంత, వింతమాటల గారవింప నేర్చుఁ
గీ. జదువఁ బాడంగ నింతంత చతుర గాదు, వీణవాయింప నింతంత జాణ గాదు
జూదమాడంగ నింతంత జాటగాదు, ప్రతిభ పల్కంగ నింతంత ప్రౌఢ గాదు. 34

చ. తగవరి మాటకారి నయధన్యపదార్థముపట్ల విక్కిలిన్
దెగువరి కంతుకేళిఁ గడిదేఱినజాణ రసజ్ఞకోటిచేఁ
బొగడఁతఁగాంచినట్టిగుణభూషణ ముద్దులగుమ్మ దానికిం
దగనిది చేసె నానలువ దారుణనిస్వనుఖుల్లి తల్లిగన్. 35

గీ. ఆవధూమణి కాశించి యరుగుదెంచు, విటుల వర్ధించుకొంతు నవ్వేలఁ దిమాతి
వరనిధానగ్రహార్థులై వచ్చువారి, దుస్సహాటోపమున మొత్తు దుర్గవోలె. 36

క. తుదినుండి మొదటివఱకుం, గొదవలె పచరించు సాధుగుణ మించుక లే
దది చెఱచినకాఁపురములు, పదిలక్షలు గలవు సొమ్ముపైఁ గోరికచేన్. 37

క. లక్షయు నిచ్చిన నది నిర, పేక్షత విహరింప నర్థ మిమ్మనక దయా
దాక్షిణ్యంబులు పూజ్యము, రాక్షసి పుట్టినది విటులప్రాణములు గొనన్. 38

క. ఆకంబుకంతెఁ జూచినఁ, నేకొలఁదులవారి కైన నించుక మోహో
ద్రేకంబు పుట్టు టరుదా, భీకరవర్తనులసుఖము పెదతలఁ బట్టున్. 39

ఉ. కాంచనభూషణాంబరనికాయము నిచ్చలు నిచ్చియైన మె
ప్పించుకొనంగలేఁ డలకుబేరతనూభవుఁ డైన నెల్లి చె
ల్లించెద నన్నఁ బోవిడదు లేఖకులాధిపసూను నైన న
త్యంచితశక్తి నేపగిది దాని జయింతురు కోడెకాండ్రొగిన్. 40

సీ. నిర్జిత్రదారిద్ర్యనిరుపాధియుతసిద్ధ, సంజాతహృచ్ఛల్లి లంజతల్లి
కామితార్థవితీర్ణికర్ణాయమానప్ర,ల్లవలోకవటుఝల్లి లంజతల్లి
నిజశాసనోల్లంఘనజిష్ణుత్వకామిలో, లకురంగచయభిల్లి లంజతల్లి
శాంబరీచంగభుజంగకృత్యవివేక, పుంజభూరుహవల్లి లంజతల్లి
గీ. బహువిధోపాయచణపంచభద్రభద్ర, కుంజరమృగాధిపమతల్లి లంజతల్లి
నిఖిలవిటజనారంభముల్ నేలఁ గలప, వంజ కరువెంచు పెనువెల్లి లంజతల్లి. 41

సీ. పిడుగుచందమ్మునఁ బడి మోదుతెరువాటు, కాని కైన నొకింత కరుణ పుట్టు
బహుధనాపేక్షచే బాధించునృపతి కైనను జనించు నొకింత కనికరంబు
చేరి కన్నడభూమిఁ జెఱపట్టుపాశ్చాత్య, నృపతి కైన నొకింత కృప దలిర్చు
నతిపాతకుల నొంచు యమకింకరుల కైనఁ, గంపించు నొకింత కారుణికత
గీ. యసమసాయకసమరకర్మాంతరాయ, కరణపాటవవాక్క్రియాగౌరవమున
నఖిలవిటకోటిధన మెల్ల నపహరించు, లంజతల్లికి దయలేదు లక్ష యైన. 42

సీ. కాలకూటమునందుఁ గలమేలువిస మెల్ల, రాలలోఁ గల్గుకార్కశ్య మెల్లఁ
బైశాచసమితిలోపలివికారం బెల్లఁ, గపికోటిలోనుండుకాంక్ష లెల్ల
సెలయేళ్లలోన వర్తిలెడువక్రత లెల్ల, మయశంబరులలోనిమాయ లెల్ల
ధార్తరాష్ట్రులలోన నెనరుచుచ్చర మెల్లఁ, బంచపాతకులలోఁ బాప మెల్లఁ
గీ. దీసి విటదోషరాశిచే ద్విగుణిఁ జేసి, యనృతపంకంబులోఁ గల్పి యశుచిభావ
రసముఁ జిల్కించి నిర్మించె బ్రహ్మకృపణ, తరుణహృచ్ఛల్లి యగులంజతల్లి గాఁగ. 43

గీ. వేము పండ కున్న విషసమావిష్టంబు, పండె నేని మధురఫలయుతంబు
పండ్లు రాలునపుడు పణ్యస్త్రీద్ధ విషంబు, వేశ్యమాత విషము వేమువిషము. 44

గీ. లంజకొల్లలరీతి యీలాగు వింటె, తలఁప నది లంజతల్లిమాత్రంబ కాదు
కష్టతరవృత్తి ప్రత్యక్షకాలకూట, మాజరభికూఁతుఁ దగిలినాఁ డాఘనుండు.

సీ. ఒరషాయి జిలువసన్నరుమాలు సొబగంచు, వివరింప నిదె పట్టుఁబవిక కనుము
జెలువారెఁ గ్రొత్తసందులవస్త్ర మని యెంచి, కొన నిదే పయ్యంటకోస మనుము
జెలువారెఁ నునుఁజెంపసిగపట్టుబొం దంచుఁ, దలపింప నిదె జడత్రాటి కనుము
బాగాయెఁ గుసుమపూఁబసిమిదుప్పటియంచుఁ, గనుఁగొన్న నిదె కొమ్ముకాసె కనుము

గీ. వజ్రవైడూర్యవరనీలవనజరాగ, వార మిది వాని కెంత తత్సార మంతె
ప్రాణ మైన నొసంగు నేపాటి యైన, నడగ నిదె పాప మాధవశాయతాక్షి. 46

క. ఈరీతి నతఁడు దుర్వ్యా, పారంబున సంచరింప బహువత్సరముల్
ధీరమతిఁ జూచి చూచి య, వారితదుఃఖా ప్రసన్నవదనాంబుజయై. 47

వ. ఒక్కనాఁడు త్రిభువనాశ్చర్యకరసౌందర్య యగునతనిభార్య కరుణాయత్తయగు
నత్తముంచఱ నిలిచి వాసరారంభసముజ్జృంభమాణ శతపత్రపత్త్రజైత్రంబు లగు నేత్రం
బుల నశ్రువులు గ్రమ్మ కరుణంబుగా ని ట్లనియె. 48

ఉ. అత్తవు సర్వలక్షణసమగ్రగుణాఢ్యవు నమ్ముఁ డిట్టులన్
మొత్తనె కాని నీకొడుకుమూఢత మానుప వేల వాఁడు రో
తొత్తులమారి యై గృహము ద్రొక్కక యొక్కకదానిఁ బూనికన్
గుత్తను నంచు నుంచుకొని కోకలు సోకలు జోక నీయఁగన్. 49

ఉ. చిత్తములోనఁ బ్రేమ విలసిల్లఁ దనూభవులన్ సమస్తలో
కోత్తరరత్నభూషణసముజ్జ్వలితాంగులఁ జేసి వారియ
త్యుత్తమధర్మవృత్తిఁ బరితోషముఁ గాంతురు గాక యిట్టిదు
ర్వృత్తిఁ జరింపగాఁ బరిభవింపక చూతురె మీవిధంబునన్. 50

ఉ. కోరికి దీరఁగాఁ గుడిచి కుంకుమసంకుమదాంకగంధ మొ
య్యారముగా నలందుకొని యాకులుఁ బోఁకలుఁ జాలునట్లు ను
ర్వారతరేచ్ఛఁ బుచ్చుకొని వారలతాంగులయిండ్ల కేగఁగా
నూరక చూచుచుండెద రయో యుపలింపక మీరు మామయున్. 51

సీ. మామగా రైననుఁ గామాంధవర్తనం, బోజ గాదని పల్కు నుడుగ కున్న
పదినె యైనను వారవనితాప్రసంగంబు, లర్హమా యని పల్కు సణఁగ కున్న
బంధువు లైనను బథముఁ దప్పి చరింతు, చేసితి యని పల్కు మాన కున్న
మీ రైన నీదురాచారపారీణత, వలదురా యని పల్కు వదల కున్న

గీ. కట్టకటా చూఱ విడిచి యీకరణి ధరణి, సురకులాచారధర్మంబు చూఱపుచ్చు
సుతునిదుశ్చేష్ట లూరక చూచుచున్నఁ, బరువునకు లోటుతో నగుబాటు రాదొ.

క. మీకతనఁ గాదె యీయువి, వేకం బాయనకు నుచ్ఛ్వసిల్లుట మీయా
త్మీకరణ మింత యడిగినఁ, జేకొనునే యాతఁ డింత శిష్టేతరతన్. 53

క. మీకెఱుఁగరాదె తనయుని, పైకరుణఁ దలంపఁడో యపారశ్రీచే
గైకొనరో కాక దినముల్, గోకలు మొదలైన వెన్ని గొంపోఁ డింటన్. 54

గీ. అన్నియును జూచుచుండెద నంతొ యింతొ
యంతెచనుమానమునకు రా వింతెకాని
నేనె పట్టెద నన్నచో నౌనె ధనము
డులిచినప్పుడు తెలియు నాసులువులెల్ల. 55

క. నాకేమి దేహసుఖము పు, రాకృతమే కాక నేఁడు రాఁబోనే యీ
లోకమున నేనె యనుదా, మాకోడలు గావొ పొరుగునుంచము గానో. 56

క. ఆలోఁగని చేతోధృతి, చేలింపక మిమ్ముఁ గూడి చెప్పితి నదియున్
జాలింపక కైశికజిత, రోలంబకదంబ యేనరుంధతిఁ గానన్. 57

తే. ఇంతనాఁడు కరగ్రహవంతురాలిఁ, జేసి తోడ్కొని వచ్చితి చెప్పినట్లు
చేయుచుంటిని గోత్రంబు మీయనుజ్ఞ, నలువు నాకేయెడల నైనఁ దెలుపఁగలరె. 58

క. ఒకతెవలె నాడి యాడిం, చుకొనుట నేయెఱుఁగ పొరుగు చూచెనొకో యు
ప్పుకుఁజప్పుకుగా ననుఁ జూ, చుక నడువఁగ వలెఁ గులీనకుకసల్లాపల్. 59

క. నను నేనె పొగడికొనఁగాఁ, జన దింతియకాని మగఁడు సంసారనివ
ర్తనఁ జేసి యిట్లు తిరిగిన, మనమునఁ గోపింప కెట్టిమగనా లుండున్. 60

వ. అని యనేకప్రకారంబుల విలపించి. 61

క. కలకంఠకంఠి మదిలో, పలిదుఃఖం బాపలేక బాష్పజలంబుల్
జలజలజల ప్రవహింపఁగ, వలవల నత్తవెస నమ్రవక్త్రాంబుజ యై. 62

వ. జనమనోరంజనఖంజనపరాంజనమిళద్బాష్పధారాప్రకల్పితానల్పసారంగమదపత్త్రభంగ హృద్యయుంగమకపోలంబు గా నేడ్చుచున్న నవ్వధూరత్నంబుం గాంచి సముచిత చేలాంచలంబునఁ గన్నీరు దుడిచి సముదాత్తకృపాయత్తచిత్త యైనయత్త యి ట్లనియె. 63

క. ఓయమ్మ యేల యేడ్చెద, వో యుజ్జ్వలబాష్పధార లుట్టిపడన్ శో
కాయత్తచిత్తనీరజ, నై యెఱుఁగుదు నీమనోవ్యథాగతి తల్లీ. 64

తే. ఏమిసేయుదు మదిలోన నెన్నఁడైన, మఱచియుండెదు దానా మగుని వాని
కర్మకౌశల మెట్లు గాఁగలదొ కాని, యాణిముత్యము వసిబోగు నయ్యె నేఁడు. 65

క. ఓనాతి వారకాంతా, ధీనగుణాతురుని మగుడఁ ద్రిప్ప నవశ్యం
బైనం గానిమ్ము సమ, స్తానునయాలాపసరణి నాతని దేర్తున్. 66

వ. అనియూఱడించి పలుకుచున్నంత. 67

ఉ. సంగతి నిష్ఠ నేతపము సల్పఁగ నెవ్వటి కబ్బెనో నుతిం
చంగలదేవతాపదవి సాధునమస్కరణీయభావమున్
భంగుర మైనయాతపము వాయఁ ద్రయీమయుఁ డయ్యయో దివా
సంగమజాతపాతకము చాలక వారుణి కేగె భూవరా. 68

మ. అపు డంభోజహితుండు కృష్ణుఁ డనఁగా నాకాశపుంజీనుబం
డపయిన్ వేడుక నెక్కి జాఱుకొనుచుండన్ సాంధ్యరాగంపుహే
మపుఁజేలా దిగఁజాఱ వక్త్రములసం బైఁ జాటుగా నంధకా
రపు నీలాంబరముల్ ధరించిరి సమగ్రప్రీడ దిగ్గోపికల్. 69

చ. భిమరిదిశాయశోద దివిషేరిటికృష్ణున కుగ్గువెట్టుచో
నుదరములో జగంబుల సమున్నతిఁ గాంచి పరిభ్రమించి చే
నవలిన జాజి బోరగిల వ్రాలినమేలిమిగిన్నె బోలె సా
ముదముముఁ జెంది యున్నశశి యొల్కినపాలును బోలె వెన్నెలల్. 70

తే. జారచోరప్రవర్తన జరగ వయ్యె, మండలస్ఫూర్తి దిశ లెల్ల నిండుకొనియెఁ
గానరా దయ్యెఁ బ్రతిపక్షగౌరవంబు, రాజధర్మంబు తత్ప్రకారంబ కాదె. 71

సీ. గగనసిద్ధుఁడు భస్మకక్షపాలిక గ్రమ్మరింప వెల్వఁడుభస్మరేణు వనఁగ
రాజు విభావరీరమణిపైఁ గొనాడి, కల్వజిమ్మినతుషారజల మనంగ
యామినీవణిగంబుజాస్య దిగ్భిత్తులఁ, జల్లిన ఘనమార్ణసలిల మనఁగ
కమనీయసితపక్షఘనసారతరునిశా, త్వగ్జాతకర్పూరవార మనఁగఁ

గీ. గాసె నమృతాశనాశనకాశకేశ, కాశలోకేశవేల్లితకేశపాశ
కాశదేశబిలేశయాధీశసుప్ర, కాశసంకాశకౌముది యాశలందు. 72

వ. ఆసమయంబున. 73

సీ. తుదిగోళ్లు నున్నఁగా దువ్వి కీలించిన, సిగ జాజివిరులు వాసిగ ధరించి
కమనీయనాసపైఁ గస్తూరినామంబు, దీరుగాఁ గొనగోర గీఱి దిద్ది
చలువ దీర్చినపన్నవలిపెదోవతిమీఁద, నపరంజి మొలత్రాడు హవుణుపఱచి
జంగాళముగ మేన జాళువాబంగారు, వ్రాఁతచందురుకావి వలువ గప్పి

గీ. కలితకర్పూరకాశ్మీరగంధసాంద్ర, ఘుమఘుమామోదవిభవంబు గుబ్బతిలఁగ
గొడుగు పావాలుదొడిగిమక్కువఁ జరించు, విప్రతనయుండు వెలయాండ్రవీథులందు.

మ. ఒకలీలావతిఁ గౌఁగిలించి యవురా యోరీ యటన్నన్ గికా
గికగా నవ్వుచు హార మేడది లతాంగీ యంను వక్షోజపా
ళికపై వ్రాయు నఖాంక మొక్కటె తెమఁ గేళిఁ జూపికం, బుష్పచూ
ళికఁ జుట్టుంజనుఁ గానకుండ నొకప్రాలేయాంశుబింబాస్యమున్. 75

మ. శుకవాణీ యొకయేకతం బనుచుఁ దద్గోత్రంబులో పంచసా
యకమంత్రంబు సముచ్చరింప నిటు తా ల్మంచున్ సముద్దీపిత
భ్రుకుటీకంబుగ బొమ్మ వట్టి తొలఁగం ద్రోయంగ నాయంగనల్
సకులున్ నవ్విరి మోసపోయి తని హాసవ్యాస మేపారఁగన్. 76

క. ఈరీతి దర్శివారవి, హారంబున నర్ధరాత్ర మగుదాఁకఁ బ్రమో
దారూఢిఁ దిరిగి నిజవేశ్యారత్నముకడకు నిదుర కరిగెడుబుద్ధిన్. 77

ఉ. రాజముఖీపయోధరవిరాజితకుంకుమగంధలేపని
భ్రాజిత మైనదేహముఁ బ్రభాసురకాంచనచిత్రితాంచల
భ్రాజితశాటిఁ గప్పుకొని పాదము లల్లన నేల మోపుచున్
భోజన మాచరించుటకు భూసురసూనుఁడు వచ్చె నింటికిన్. 78

వ. అప్పుడు. 79

క. తడవాయె నేమి సేయుదు, నెడవాయనిసఖులతోడ నెం దున్నాఁడో
కొడుకు కాఁకలిఁ గొనె నంచున్, మిడుకుపయోపేత మాత మృదువాగ్జాతన్. 80

తే. చేరఁ జనుదెంచి పరమలజ్జితుఁడు పోలె
నమ్రవదనాబ్జుఁ డై యున్ననందనునకు
నన్నపానాదు లొసఁగి నెయ్యమున నొక్క
యున్నమితపీఠమందుఁ గూర్చుండఁ జేసి 81

క. సుతు వైదికధర్మసమ, న్వితుఁ జేయం గోరి చేరి నిపుణతఁ బలికెన్
శతధృతిసతిగతి నతియుత, మతి యయినతదీయజాని మనుజాధీశా. 82

సీ. వృద్ధానుసారంబు విడిచి కొంచెపుఁగాని, నీతులు గైకొంటివే తనూజ
బ్రాహ్మణ్యవిభవంబు గా దంచు జూదంపుఁ, గాసుల కాశించితే సుతుండ
విప్రధర్మం బెల్ల పీటిబుచ్చి విరాళి, పోకలఁ బో నేర్చితే కుమార
కులము గోదావరిఁ గలపి వేశ్యాసంగ, మాసచే గావించితే సుపుత్ర
గీ. వేదశాస్త్రప్రసంగంబు పీడుకొల్పి, పడుచుఁగూఁతలు గూయఁ బాల్పడితె తనయ
యింట నెన్నఁడు లేనియీహీనవిద్య, యెన్నఁ డభ్యాసమాయెరా కన్నతండ్రి. 83

శా. లేరా భోగపరాయణుల్ జగతిలో లీలావినోదంబుగాఁ
బోరా వేశ్యలయిండ్లకున్ వివిధసంభోగార్థులై గుట్టుతో
రారా వైదికధర్మమార్గపథిక ప్రావీణ్యముం జూపరా
యేరా తండ్రి పరిత్యజింతు రఁటరా యీరీతి సత్కర్మముల్. 84

క. కొదలం బొందనిబహుసం, పదలన్ నీతోడివారు బ్రతుకఁగ నయ్యో
మదనాతురుండ వైతివి, చదివినదోషంబొ కాక జన్మఫలంబో. 85

క. నందను నిన్నుఁ గనుంగొను, నందనుకను నెదురు నూచు నకట సముద్రం
బిందునకుఁ బోలె జనకుం, డిందునకా నీమహత్వ మేమన నేర్తున్. 86

చ. కొడుకులు సర్వవిద్యల నకుంఠితులై సభలందు శాస్త్రిముల్
దడయ కుపన్యసించి వసుధాతలనాథులచేత గుఱ్ఱముల్
గొడుగులు గాంచి సత్యగుణకోవిదులై విహరింప సంపదన్
బొడ వగునట్టిగేహినులె పుణ్యశరీరలు గా కుమారకా. 87

క. ధారిణి నేమియు నెఱుఁగని, వారల కొకరీతిగా 'నపశ్యంపితురా
చారం' మని నీవె చదివి కు, మారా జనకానుచరణ మఱవం దగు నే. 88

క. చక్కనిది కాదొ మది పెం, పెక్కినయది కాదొ కులసమీహిత కాదో
యక్కట యిన్నిగుణంబులఁ, జొక్కట మగుసతిని విడుఁవఁ జూతురె తండ్రీ. 89

క. రతి గద యాకృతి మతి భా, రతి గద హైమవతి గద నిరంతరసుసం
భృతి పతియందు రతి నరుం, ధతి గద యిన్నియును గలవు తావకసతికిన్. 90

వ. అని పలికి నిజవచనరచనాంగీకారహృదయుండునుం బోలె నవ్వారాంగనాధ్యానపరాధీనమానసుండై ప్రత్యుత్తరం బీక యున్నకుమారు నున్నతాకారు వేమాఱు గారవించుచు సమంచితకాంచనచిత్రితాంచలంబు లగుచేలంబులు గట్టుకొన నిచ్చి యామంథర గంధబంధురసౌగంధికధురంధరచికురబంధురుం జేసి గంధంబు పూసి పథూగృహం బునకుం దోడ్కొని పోయి యిట్లనియె. 91

క. ఇదిమొదలు వారకాంతా, సదనవ్యాపారచింతఁ జాలించి సస
మ్మదగతి సంసారస్థితి, వదలక చరియింపవయ్య వైదికమణివై. 92

గీ. అనుచు జనయిత్రి నీతివాక్యప్రసన్న
హృదయుఁ జేసితి సుతు నంచు నరిగె నతఁడు
ప్రొద్దు పోయిన దని తలారులకు వెఱచి
యొకవిధంబున నారాత్రి యుండఁ దలఁచె. 93

వ. అంత. 94

మ. జలకం బాడి మణుంగు గట్టి వరభూషాసంఘముల్ దాల్చి చెం
గలువల్ కొప్పునఁ గీలుకొల్పి రతికాంతుం జేర నేతెంచెఁ ద
త్కులకాంతామణి వారసారసముఖీదుర్వారమారావహా
త్కలితాఘూర్ణితమానసుం డయి కడుం దాపించుప్రాణేశ్వరున్. 95

క. చనుదెంచి యతనిమోమునఁ, గనికర మొకకొంత యయినఁ గానక యపు డ
వ్వనజాతనయన సాధ్వస, మును సిగ్గును మానుషంబు ముప్పిరిగొనఁగన్. 96

ఉ. అలివేణీమణి సిగ్గుచేత నతవక్త్రాంభోజ యై యెందుచే
తుల బాష్పాంబుకణంబు లొయ్యఁ బొరయం గృపామాతృకృతుం డై ఘన
జ్వలనజ్వాలిక రాశి మైన యొకనిశ్వాసంబుఁ గావించి య
వ్వలిమో మయ్యె రచింతునే కులవతుల్ వారాంగనాభోక్తకున్. 97

సీ. లేమవో స్నేహిణిపై మోహంబు లోకాపవాదంబునకు నైన వణఁకవలదె
కాన్తవో సంసారకాంక్ష మేలికి దాని, వినయసంస్కృతి కైన వెఱవవలదె
యామవో పయ్య మాయి ఘనకుచపాంచు, జననియానతి కైన జడియవలదె
రాదవో మనసు వారవధూవిలగ్న మై, కులకాంత యని యైనఁ గొంకవలదె
తే. కారుణికభావమాత్ర విమారదృక్కి, వారహృదయాబ్జఁ డై యాపయోరుహాక్షి
పీడె మీయంగఁ బోయిన విరసుమ్ర, నవలిమోమయ్యె నతని నే మనఁగవచ్చు. 98

క. తమకంబులేక కారుణ్యమునఁ జూప కతఁడు కులాంగనాపరివీక్షా
విముఖత్వ మిట్లు చూపిన, గుమగుమమని శోకవహ్ని గుబ్బతిలంగన్. 99

మ. అకటా యింతకుఁ దెచ్చెనే యనుచు నత్యాపన్న యై జాలవ
ల్లికలో పిడియ ముంచి పంచశరకేళీవాంఛ చాలించి చం
పకగంధిన్ నవలోన మెచ్చుకొనుచుం బద్మాసనుం దిట్టుచున్
వికలం బైనమనంబుతో నిలుపఁ జెంజెం వక్షోమహాస్థలిన్. 100

మ. తెలపం దల్లడమందుఁ దాల్మి విడలుం దాపించుఁ గోపించుఁ ని
తులు వల్లించిన తల్లిమీఁద విధికిం దుర్వారు లెవ్వారనున్
వలయూఁచుం దనబుద్ధిహీనతకు నాథాత్రినురుం వప్పు డా
వెలయాలిన్ వలయాలినాత్పుడ యుగన్ వీక్షింపఁగాలేమికిన్. 101

క. వాఁడు నానాభుజగడియలు, నేఁడాదిగఁ గడపి నూర్యుఁ డెకఁ దూర్పునకున్
రాఁడో యని తలఁపోయఁగ, వాఁడవజా మయ్యె నంత మోద మెలర్పన్. 102

శా. పాయం జొచ్చె విలాసినీసురతసౌభాగ్యంబుచేఁ దారకల్
మేయం జొచ్చెఁ జకోరపంక్తులు గడుం బ్రేమన్ శరచ్చంద్రికల్
మూయం జొచ్చె మరందు తేఁటిగుమురుత్తుల్ జంక నింకింపుచున్
గాయం జొచ్చెఁ బ్రతీయయామక్షకవాకుల్ కొక్కొరొకోధ్వనిన్. 103

చ. వనరుహబాంధవుండు పగవాఁ డనుదేఁగలఁ డింకఁ బోదమా
యనముఁ గన్నవాఘనవవాక్యము లొక్కచకోర మార్తితో
విని తిమిరేశ వెక్కసము వెన్నెలయుద్ద ఘటింపఁ బోయి గొం
తునఁ బడవేసికొన్న హిమభానుఁ డో యనుసంగిరి నెయ్యు లయ్యెడన్. 104

ఉ. అప్పుడు విప్రసూనుఁడు రయంబునఁ బానుపు డిగ్గి వేడ్కతోఁ
జెప్పకు మింక నొక్కదరిఁ జేరెద నంచుఁ దలంచువేళ లా
గొప్పఁగ ధౌతచేలము సమున్నతలీల ముసుంగువెట్టి నీ
ర్గప్పిననిప్పుచందమున రాజనిభానన నిద్రవోవఁగన్. 105

శా. ఔరా దైవము దెచ్చిపెట్టె ననుచున్ సామోదచిత్తాబ్జుడై
చేరంబోయి ముసుంగుఁదీసి కడువైచిత్ర్యంబు మీఱన్ దురా
చారాగ్రేసరుఁ డాధరాసురుఁడు కాంతన్ నల్లపూసాదిగా
నారామామణిసొమ్ము నాఁచుకొని వేశ్యావాటి కేగె న్నృపా. 106

శా. నీడాంతంబులనుండి పక్షులు మెదల్ నిక్కించి పల్కులన్
జూపన్ దుష్మైదగాణ పాడఁ దెలిమించుంగూడ నక్షత్రణల్
మేడన్ నిద్దురమంపువీడఁ గమనుల్ మీనాంకుతోఁ గూడఁ గ్రీ
డాలంబమ్ములు వీడనాడఁ దమితోడం దెల్లవాఱె న్నృపా. 107

క. తమి తీఱెఁ రమణరమణుల, తమి తీఱెన్ సాంధ్యరాగధారాళరుచుల్
గమిగూడె రథాంగవిహం, గమి గూడెం బ్రాణనాథు గాఢప్రేమన్. 108

సీ. బటువుగా నాకాశపాంథచూడామణి, పెట్టినకుంకుమబొట్టనంగ
సమయవర్తిక సురేశ్వ దిశావిపణిలం, బిత మైచలత్తుకబిళ్ల యనఁగ
నఖిలజగత్ప్రాణిహరణకాంక్షఁ బురారి, కెంగేలఁ బట్టినకేడె మనఁగ
బహువిహంగమకులాస్పదవిష్ణుపదవట, ప్రథమదిక్శాఖాగ్రఫల మనంగ
గీ. వాసవాశాధరాధరవ్యాసమౌని, వల్లభుఁడు 'నదైవం కేశవాత్పరం' బ
టంచు నెత్తినహస్తారుణాబ్జ మనఁగ, భానుఁ డుదయించె దేదీప్యమానుఁ డగుచు. 109

వ. ఇట్లు సూర్యోదయం బయ్యె నంతకు మున్న యన్నామమాత్రబ్రాహ్మణకలాపకోకి
లాలాపమరాపస్వాపసమాపసమయసమాలోకితాశేషభూషావిశేషవర్జిత ప్రతీక యై
సొమ్ము వోవుటకు నొకింత చింత లేక యతనివివేకహీనతను దుఃఖింపు చుండె నిట
నతండును ప్రకటితవిటఝాటపాటకసంఘాటసముచ్చాటననిరాఘాటం బైనవేశ
వాటంబు చేరి యందుఁ బ్రకల్పితమోహం బగుచంపకగంధిగేహంబు చొరంబడి
పోవుసమయంబున. 100

ఉ. నిద్దుర మేలుకాంచి రమణీయతఁ బూర్ణసుధామరీచికిం
బెద్దఱికంబు దెచ్చుతన మెచ్చులమోము నిషేచనక్రియం
దద్దియుఁ గారవించి ప్రమదంబున నద్దముఁ జూచి నామముం
దిద్దుచు నున్నయున్నమితదీప్రనుచం గని చేంబోవఁగన్. 111

మత్త. మత్తకోకిలవాద విభ్రమకుమారమన్మథుతోడ వే
షోత్తరంబుగ నిల్లు వల్కె సముజ్జ్వలస్థితి నోరి నన్
జిత్తజాశుగపాళిపాలుగఁ జేసె యన్యవిలాసినిన్
దత్తరంబుగఁ బోయి కూడితి దాని కేమని పల్కఁగన్. 112

క. ఆమాట వివిధమాయా, స్తోమపుఁ బలుమూట గాఁగఁ జూడక వాఁడా
యామవ్వయప్రవర్తన, కోమలి కెఱఁగించెఁ బూస గ్రుచ్చినరీతిన్. 113

వ. అదియును విశ్వసించినదయ్యుంబోలెఁ దదీయవచనంబు నాకర్ణించి నిరంతరసౌఖ్యాంబుధి నతనిం దేల్చుచుఁ జిత్తంబుఁ దల్చుచుఁ గొన్నిదినంబులు గడపి నంతట. 114

సీ. దేవాదులకు మ్రొక్కఁ దీఱ దాయె నటంచుఁ, జెల్లింపుచును దానితల్లి కొంత
యేరి కెద్దులు దూగ మే మింక నిడు మంచుఁ, దమకించి దానిసోదరుఁడు కొంత
యంగడి నేమేమొ యమ్ముచున్నా రంచు, గాంత్రలై దానిచెల్లెండ్రు కొంత
యన్నరో రాదాయె నన్నెచీర యటంచు, వావిఁ జెల్వుచు దానివదినె కొంత
గీ. యక్కతోడు సుసూ వాకు ముక్కసైనఁ, జేసె తెప్పింపు మను దానిదాసి కొంత
మెల్ల మెల్లనఁ జేతిసొమ్మెల్ల నిట్లు, గుల్లగుల్లంగఁ దిని తల్లడిల్లఁ జేయ. 115

సీ. అత్తవా రిచ్చినయపరంజిఘంటీలు, సంశయింపక వేగఁ జదువఁ బెట్టెఁ
దండ్రి చేయించినదర్భాంగుళీయకం, బావృత్తి గాఁగఁ దా నమ్ముకొనియె
మేనమామ ప్రియంబుతో నొసంగిన పైఁడి,మొలత్రాడుఁ బ్రాఁతయప్పులకుఁ గట్టె
జనని చేయించినజాళువాతాయెతుల్, వడ్డిలెక్కకుఁ జిందువందుఁ జేసెఁ
గీ. దులసిపోఁగులు మొదలుగాఁ గలుఁగు వెట్టి, చిక్కుబాకీలు పిదప నిశ్శేష పఱచెఁ
బ్రతిదినము దానిసంసారబాధలెల్ల, నెత్తుకెత్తుగ నడపె దుర్వృత్తి నతఁడు. 116

క. ఈతీరున వారవయో, జాతముఖిన్ దుర్నివారసంభోగకళా
చాతురి రాత్రిందివములఁ, బాతరలాడించి గర్భవతి నొనరించెన్. 117

మ. ఒకనాఁ డాధరణీసుపర్వుఁడు తదీయాదభ్రగేహాగ్రవే
దికపై నొక్కఁడు పట్టితెచ్చినగతిన్ దీనత్వ మేపార న
వ్యకపోలంబున హస్తపద్మ మిడి నమ్రాస్యాంబుజుం డై కకా
పిక లైనట్టి మనంబుతోఁ గృపణతాభీతిన్ విచారింపఁగన్. 118

సీ. కీలుగుజ్జుపుఁ గాళ్లపోలికి హతశేష,వంతవ్యయంబు నర్తనము సలుపఁ
గల్లబాసలచేతఁ దెల్లవాఱించేతు, లతివిపాకసితాబ్జ మనుకరింపఁ
గుసుమాస్త్రు తమలంపుఁ గొడుపులో యన వ్రేలుఁ, జన్నులు నాభిపార్శ్వమునఁ దారఁ
గుమిడికంబులరీతిఁ గొనలు వంగిరబోమల్, పరచాటు కన్నులపై నటింప
గీ. రుంబవిడియంబు పలుతుంపురులు చలింప, నింటిబిడ్డలపైఁ బెట్టి కంటసంబు

లాడుచును వచ్చె విటసమూహంబు లంపుల్య, మానవ నావచ్చోటి దానితల్లి. 119

వ. అయ్యవసరంబున. 120

గీ. అధికతరరోషభీషణవ్యాప్తిఁ జూచి, బెగడి నలుదిక్కులకుఁ బోవుమృగమువోలి
సంపడింపుచు వచ్చునాజరతిఁ జూచి, ధారుణీదేవతనయుండు తల్లడిల్లి. 121

క. వచ్చెఁ గదా విటులపాలిఁటి, చిచ్చుఱపిడు గింక నేమి సేయుదు ననుచున్
బిచ్చవడి యంతలో ధృతి, దెచ్చుక రక్షకుఁడు నాకు దేవుఁడె యనుచున్. 122

సీ. అల్లంతటనె రాఁగ నావలి కంతలో, దాఁటలే నైతి నెచ్చోటి కైన
మనుమున్న తెలిసి యీముదివరాటమునకై, కొంచుగా లేనైతిఁ గోకవాక
మోసపోయితి దీనిముంతవాటునకైనఁ, జేకూర్ప లేనైతి రూకరట్ర
దాసీజనులకైనఁ దగఁ జెప్పి యూరతేఁ, జనిపించలేనైతి హావుణుదప్పి
గీ. తొలుత నే బొంకినట్టిబొంకులు సహస్ర, సంఖ్య లవి యెల్లఁ దలఁచి రోసమున నేఁడు
వచ్చుచున్నది మాటలవశము గాదు, ధూళిపర్వన మే మైన దొరకదయ్యె. 123

వ. అని యనేకప్రకారంబుల వితర్కించి. 124

మ. ధరణీనాథ దరిద్రతాపిశునవస్త్రస్ఫూర్తి నాభారతీ
పరవంశోత్తమసూతి చింతిలఁగ నవ్వారాంగనామాతను
గ్భరపాండిత్యముఁ జూచి దీనదశకున్ లాఁబోలు నీయయ్య జే
పరమేశా యనిపింపఁగా నలదె విప్రస్వామి నంచున్ మదిన్. 125

వ. చిరంతనస్నేహ మొక్కింత తలఁచి యాజగజంత యిట్లనియె. 126

క. ఒకపండువ పబ్బంబున, నొకయూరట మైనవేళ నొక్కొకతఱి వే
డుకతనము గాక యిటువలె, సకలము వర్జించి నడువఁ జనునా యోయీ. 127

సీ. కడుఁబిన్నప్రాయ మప్పుడ తాళిఁ గట్టిన, కులమునిల్లా లెంతొ కుందవలయుఁ
బుట్టిని ల్లని పెట్టుపోఁత లాసించిన, యక్కచెల్లెం డ్రెంత యడలవలయుఁ
దనయుండు మాకు ముప్పున కంచు నని యున్న, తలిదండ్రు లెంత చింతిలఁగవలయు
నందఱిండ్లను నాసయై యుండు నితఁ డని, నిక్కుబందుగు లెంత పొక్కవలయు
గీ. చల్లఁగాఁ జేతికా సెల్ల దుల్లి లొల్లె, కాఁడ వై యిఁక నైన నీకాఁపురంబు
బ్రదుకుపని విచారింప కీపనికిఁ జొరఁగఁ, బడినవానికి నెక్కడిభారబుద్ధి. 128

సీ. గుఱి తప్పిపోవు ముందటివిచారము లేదు, సావడి కుదుగు మచ్చరము పుట్టు
నగరివారు పహాసింతు రగ డౌను బిన్నపెద్దలకుఁ జుల్కన తలిదండ్రు లోర్వ
రింటికి నేగి యాహా యెవరు మెచ్చరు లేని, గర్వంబుదొట్టుఁ జేకాసు దుల్లు
నొడ లోడుగాఁ జొచ్చు నొడువులపాలగు, సందులుఁ దూఱు విశ్వాసమెడలుఁ

గీ. చిన్నపనిగాదు లంజెక్క మన్న వినుము, ప్రజలు మీ రొక్క రైన మాపయికి వచ్చుఁ
బడుచఁడవు నీవు మాబిడ్డ పసరుమొగ్గ, మ్రొక్కెదము రాకు నీ విది మొదలు చేసి.

క. అనరాదుగాక నీ వొక, మనుజుఁడవా దుర్విదగ్ధమార్గమె మార్గం
బని విప్రమార్గ ముద్యా, పన నేతురె నిన్నువంటి బ్రాహ్మణకులజుల్. 130

గీ. జపతపంబులు గావు శాస్త్రములు గావు, వేదములు గావు సత్క్రియావిధులు గావు
వైదికపుబాట లేదు భూవరకుమార, యోగ్యసౌభాగ్య లగువారయువతు లేద 131

క. పాప మని నిన్ను నేతిక, కోపండితవాక్యసరణి లాలించితిఁ గా
కోపిన్నవాఁడ విటుడు, ర్వ్యాపార మదంప లంజవారికిఁ బనియే. 132

గీ. అనుచు నయభాషణము లాడి యాపలిక్కి, మంచిమాటల నరుగఁ డీమాల్గుఁబోతు
కఠినతరవాక్యములచేతఁ గాని చక్క, గాదు లాటిపిటశూల రోఁకండ్లఁగాని. 133

వ. అని విచారించి యి ట్లనియె. 134

క. మాకేమి నీవు పోయిన, పోకిలఁ బోకుండఁ జేయఁ బొందువలసె నా
తేక చదువేకు నూకలు, కోకలు నిష్ఫలము లైన గోడెవలు తగునే. 135

గీ. చదువుకొన్నాఁడ వటుపోఁడ సరసముద్ర, కొంత యామీఁద భూసురకులవరుండ
వయ్యెదో నీ కెఱుంగవే యర్థమీక, యూరకే పిల్చునే లంజవారిపడుచు 135

క. ఇచ్చకపుమాట లాడుచు, వచ్చెదు మూణ్ణాళ్ళనుండి వదలవు నేడున్
బచ్చపయికంబు గుజ్జము, చచ్చినదాఁకనె యటన్న సామెత వినవే. 137

గీ. మాట లింకవేయు నేటికి నేఁటిరాత్రి, చీర వుత్తెంచె నుడిగాలవారిచేత
నూరిమేలికరాజుకుమారుఁ డెల్ల, పెద్దపాకట్లపోవులపిల్ల వాఁడు. 138

వ. అని యుత్తెఱంగునఁ గన రెత్తి విటులపాలిటిమిత్తి మర్మంబు లెత్తి పలుకుచు నత్తఱిం
నత్తరంబునం గృపాయత్తచిత్త యై తత్తరిల్లుబిత్తరికూఁతుం గని బత్తివడక యోసీ
మొగమోటక త్తెవై ఎట్టిజిత్తులు సేయురిత్తమడికొండ్ర హుజు త్తనిపించక విత్తహాని
చేసితి వని చెత్తంబు తీసికొని మొత్తఁ బోయిన. 139

క. ఈపాటి కవల కున్నన్, కోపంబున నన్నుఁ జూచెఁ గొట్టును దీనిన్
దూఁపాడువంకలనే 'యా, శా పరమం దుఃఖ' మనుచుఁ జయ్యన నరిగెన్. 140

క. అనిన విని వదనకమలం, బున లేనగ వంకురింప భూనాయకుఁ డో
మునినాథ విప్రుఁ డెచటికిఁ, జనియెం దద నేమిచేసె సకలముఁ జెపుమా. 141

ఆశ్వాసాంతము.

మ. బహుళౌపుత్రనిశాకళత్ర మునిశంపావిగ్రహాభోగసం
గ్రహవాంఛా గురుకామినీరతికళాప్రారంభ్యమాణాఘను

ర్వహతానిర్మదనార్థమస్సహతపఃప్రాబల్యసాఫల్యకృ
న్మహనీయైందవసత్కళాభరణరమ్యస్కంధ సోమేశ్వరా. 142

చ హతసుమబాణ బాణవినుతావసథాంగణవాస వాసవా
ర్చితపదపద్మ పద్మభవశీర్షవిఘాతనిదాన దానవ
క్షితికృతిదక్ష దక్షమఖసంహృతికర్మధురీణ కీనదు
ష్కృతిపరితాప తాపస సమృద్ధికరాలసమానమానసా. 143

ఉత్సాహవృత్తము. దందశూకభూష దోహదాహకా జగత్త్రయీ
కందసంశ్రితాచలేంద్ర కందరా పరాక్రమా
స్పందితారిసంస్తువత్సుపర్వపర్వతాగ్నిది
క్కందుశూరిపట్టణప్రకాండమండనోదయా. 114

గద్య. ఇది శ్రీకాశీవరప్రసాదలబ్ధవర్ణ వర్ణనీయకవిత్వకౌశేయ పెదలింగనార్యగర్భార్ణవా
త్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానసకలవిద్వజ్జనవిధేయ రుద్రయ
నామధేయప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానంబను మహాప్రబంధమ్మునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీరస్తు.

నిరంకుశోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

శ్రీతన్వీధనసాయక
వీతనయాపేక్షదక్షవినిహతిపునరు
ద్భూతివిధాయక కటకీ
భూతభుజంగేశ కంచపురసోమేశా. 1

గీ. అవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామాదిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పలికె నాభూవరేణ్య, శేఖరునితోడ వాక్యవైచిత్రి మెఱయ. 2

ఉ. వింటివె ధారుణీరమణ విప్రకుమారకుఁ డప్రబుద్ధి నా
కంటకురాలు పల్కినవికారపుమాటల దుఃఖితాత్ముఁ డై
యింటికిసై తముం జనక యీశ్వరసంఘటనంబె తోడుగా
వెంట సహాయసంపదలు వేఁడక పోయె నరణ్యభూమికిన్. 3

క. పోవుచు నెదుట ధరిత్రీ, దేవతనూజుండు గాంచె దిగ్దంతిజిగీ
షాశ్రుతమత్తేభఘు, టావార్యవిహారగహన మగుగహనంబున్. 4

సీ. కఠినకాకోలూకికావిలోకనసాధ్య, సాకీర్ణకోకిలాకోకిలంబు
కాద్రవేయమయూరికాసముత్కటకంఠ, ఘోషార్తమూషికామూషకంబు
కరటికంఠీరవికాకర్కశస్వర, వ్యాకులసూకరీసూకరంబు
కరివైరిభేరుండికాకఠోరాక్రంద, కాతరకాసరీకాసరంబు
గీ. కురువకాశోకవకుళతక్కోలకేత, కీకురంటకకుటజకంకేళికతక
కాకతిందుకకింశుకక్రముకతిలక, కాంచనకదంబకలిత మకాననంబు. 5

వ. నిరంకుశతరంబుగాఁ జొరంబడి పోవునెడ దురాలోకనిరాలోకశోకపైకకాకాతిరేక
రేఖాకిమ్మీరితాకారప్రాకారంబునునిజభుజాదండకోదండపాండిత్యనషత్రాకృతనిష్పత్రా
కృతపాత్రీపలలపచనపర్యుత్సుకపుళిందసందోహదందహ్యమాననానామహీపపురీష
కరీషోల్లసితభసితస్తోమగృహకుట్టిమంబును ప్రకటపటువిటపిఝూటపటలవేల్లితఝిల్లికా

ఝంకారప్రతిధ్వానసంధానచంగరంగమంటపంబును విశీర్ణద్వారదారుతురంగకశే
బరచరద్గృహగోధికాగృహమేధికల్పితానల్పసౌభాగ్యసూచకశకునాతిథ్యనిరంతరాళం
బును నమందానందచలదుందురుచుచుందరీబృందసందీపితార్భటీనిర్భరగర్భగృహంబును
నగునొక్కపాడుగుడి గాంచి సముచితయానంబున నొబ్బునఁ జేరంబోయి గుబ్బతిలు
గబ్బిలపుఱెట్టగబ్బు దను నుబ్బనీక తదనంతరంబునం గూర్చుండి పథశ్రమసమాప
నావసరంబున. 6

క. జననాథధారుణీశ్వర, తనయుఁడు తనయెదుట విమలతరకాంతులకుఁ
గనియగులింగముఁ గని యి,ట్లని పలికెఁ దైవఘటన కనుకూలముగన్. 7

మ. జగదాశ్చర్యకరప్రభావ మగునీసర్వజ్ఞవిఖ్యాతి యే
నుఁగు దిన్నట్టివెలంగకాయగతి నొందుఁ లోన లోసై బయల్
సొగసై యుండెడిదో విశుద్ధతరమో చూడంగ నాతోడుతఁ
సొగటాలాడెద వే నవేందుకుసుమస్తోతవ్యజూటాంతికా. 8

సీ. గిరిసార్వభౌముకూఁతురుసన్నిధానంబు, నందు మేలము లాడునట్లు గాదు
కైలాసశృంగశృంగారచందనవాటి, నల్లన నడయాడునట్లు గాదు
వెలిగిబ్బ నాకాశవీథిఁ బోడెంబుగా, నవలీల నెక్కుడునట్లు గాదు
తొలివేలుపులమూఁకఁ దురములో గోరింపు, లాడి తాండవమాడునట్లు గాదు
గీ. మానితద్యూతవిద్యోతమానకీర్తి, మన్నరాగ్రణి నైనట్టినన్నుఁ గూడి
జూదమాడుట సింధురాసురవిజేత, యారవెక్కసితన మన్న నంటిఁగాని. 9

లయగ్రాహి.—
ఓచరమభాగ్యభృతఖేచరదురోదరకళాచతురశేఖరుఁడవై చిరతరేచ్ఛఁ
బ్రాచిఁగలప్రోడల నవాచిఁ గలజాణలఁ బ్రతీచిఁగలతజ్ఞుల నుదీచిఁ గలప్రజ్ఞా
సూచకుల నన్వహముఁ జూచితిఁ గరాబ్జమునఁ బాచికలు ముట్టిచనఁ జూచినమహాత్ముఁ
నీచరణ మాన వలయాచలపరీతనిఖిలాచల మెఱుంగ మిముఁ జూచుకొను టింకన్. 10

గీ. పట్టిమాటలు గా వెంతవారి నైన, గెలుచునర్తకి నాపాలఁ గలద టంచు
నవనిసురతనూభవుఁడు చేలాంచలమున, ముడియ గట్టినసొగటాలు విడిచి పలికె. 11

సీ. వేళంబుగా నభోవీథి దువాళించు, గిబ్బతేజీకినా కృత్తివాస
రంగులువారఁ దీర్చినవేయిదుంగుల, తలపాగకా దేవతావరేణ్య
బిరుదురాకాసులఁ బరిమార్చుముప్పాంక, పట్టెసకా మనోభవవిరామ
వలకారిచిన్నివెన్నెలగాయుపసిపూప, జాబిల్లికా శైలజామనోజ్ఞ
గీ. పసిమిపసిడిదిండివలువకా ఫాలనేత్ర, వెండి నిండారుకొండకా విశ్వభర్త
లోకసామ్రాజ్యమహిమకా లోకవంద్య, యొప్పు పన్నిద వి·ందులో నొకటి కైన. 12

క. ఏలా పలవనిపడి నీ, చేలాయుధవాహనములు చేకొన మాకు౯
వాలాయము గావించెద, ఫాలాంబక లంజలంజ పన్నిదమునకున్. 13

వ. అని పలికి యమ్మహాదేవునివలనఁ బ్రతివచనంబు గానక యిట్లనియె. 14

క. పూనిన నోటమి తప్పదు, దీనికి మా టిచ్చక యున్నదియె నయ మనుచు౯
మానము దాల్చిన గుట్టునఁ, బోసేఁడు నిరంకుశుండు భుజగవిభూషా. 15

క. తగ దింతటి సర్వజ్ఞత, దిగనాడుము లేక నన్ను దీకొను దీన౯
"జగిబిరుదు ముండమొజ్జయుఁ", దగవే నీ వెఱుఁగవే సుధాకిరణధరా. 16

గీ. ఎన్నివిధముల మా టాడకున్నయట్టి, గట్టిపూనికి నీయందుఁ గలిగె నేని
దాని కొకయుక్తి మును మున్నె తలఁచినాఁడ, మిసుగవచ్చునె విటశిఖాకుసుము మెదుట.

క. నీయెత్తు నేనె యాడెద, నీయెడలం బొంకులేక నీవిద్యకుఁ బ్రా
లేయాద్రిసుతాజీవిత, నాయక నెత్తంబు కారణం బెఱుఁగుదువా. 18

క. అని పాళి శైలకన్యా, స్తనపాళీనాముకేలితామరసరసా
యనలోలుపాళియెదుటం, బొనరించె విరించివంశభూషణ మధిపా. 19

మ. ధృతి పెం పొందఁగ సారెసారె పయిసారెం జూచుచు న్సారె వో
వుతఱిం బోవుచు జోడుగట్టుతతి రివ్వు ల్త్రిప్పి జోడించుచు౯
జత బారా పది దచ్చి యిత్తిగ దుగా చౌపంచ తీపంచ బొం
కితినాన ర్తకి యంచు నాడె నుభయాంగీకార మేపారఁగ౯. 20

క. ఈరీతి నక్షవిద్యా, పారీణత మెఱయ నుభయపక్షజయాపే
క్షారూఢచిత్తుఁ డై ధీ, గౌరవ మెసఁగంగ నాడఁగా దైవగతిన్. 21

క. తనయాట గెలువ లక్ష్మీ, తనయాటవిదహనుఁ జూచి ధరణీసురుఁ డి
ట్లను మానవతీరత్నము, ననుమానములేక యొసఁగుమా నిపుణతమా. 22

క. మును లంజలంజ పన్నిద, మని యాడితిఁ గాని యిట్టి దట్టిది యని యా
డినవాఁడఁ గాను గద నా, మనసు సుమీ వారయువతి మన్మథమథనా. 23

సీ. అలకాధిపతిసూనుఁ డమరవేశ్యలలోన, మే లెంచి పొందు నేలోలనయనఁ
బ్రధనరంగములోనఁ బ్రాణంబు లుంకువ, గా నిచ్చి పోను రేకలికితోడఁ
గ్రతుతంత్రముల దేవగణముల సంతోష,పఱచి కాంక్షింతు రేపద్మనయనఁ
గఠినంపుతపములు గట్టిపెట్టి మునీంద్ర,కోటి యాసింతు రెకువలయాక్షిఁ
గీ. త్రిభువనాశ్చర్యసౌందర్యరేఖ చంచ, లాలతాంగుల కేయింతి మేలుబంతి
యాదురాపపరిరంభ యంకయుగ్మ, రామణీయకజితరంభ రంభఁ దెమ్ము. 24

క. విన్నావో వినవో నితిస, మ్మున్నతు లడఁగించుకొనఁగ నొప్పునివి ధర౯
బన్నిదమును మఱియేదో, యన్నాఁడు సుమీ మదావళాసురభేదీ. 25

తరల. తగు నె పన్నిద మీక యీగతిఁ దప్పుమానము దాల్పఁగాఁ
నగవు నీకును నాకుఁ బెద్దలవంచఁ బెట్టెదఁ జండి నై
గగనకేశ యటంచుఁ జందురుకావిసేలు గళంబునన్
బొగడదండ యొసర్చె వావిటభూసురాగ్రణి దిట్ట యై. 26

గీ. తాము గనిపించ కుండి గంధర్వయక్ష, భుజగకిన్నరముఖ్యులు పొగడ దంచఁ
బొగడదండయుఁబోలె నప్పొగడదండ, కాలకంధరు మెడ కలంకార మయ్యె. 27

వ. ఇవ్విధంబున నవ్విప్రకుమారుండు పుష్పకోదండజయవిరాజితుం బరాజితుంజేసి యి
ట్లనియె. 28

సీ. తగ వంటిమా నీకుఁ దగ వెక్కుడిది భక్తి,పార్వతీనుల్లాలిఁ బట్టినావు
తెగు వంటిమా నీకుఁ దెగు వెక్కుడిది వెండి,కొండ యుండఁగ భిక్షు గోరినావు
గుఱు తంటిమా నీకు గుఱు తెక్కుడిది భక్తి,నంబికిఁ గుంటెన నడచినావు
బిరు దంటిమా నీకు బిరు దెక్కుడిది పాండు,నృపకుమారునకుఁ గిందుపడినావు
గీ. దొరతనం బంటిమా నీకు దొరతనంబు, గలదె బాణునివాకిలిఁ గాచినావు
నిన్ను సర్వజ్ఞుఁ డని కొల్చునిర్జరాళి, నెన్ను టంతియ కాక నీ వేమిసేతు. 29

గీ. నీమహాధన్యవృత్తికి నీకు నార్య, భాగ్యసంపన్న గుణధుర్య భార్య యొక్క
చట్టుకూఁతురు గలుగ నీజాము వేగ్కఁ గాని లేకున్న మఱి చెప్పఁగలదె నిన్ను. 30

క. నీగూంబజంకెలకు ను, ద్వేగపడం గుసుమశరుఁడె విటసింహుఁడు వే
వేగఁ గమలాక్షిఁ దెచ్చెద, వో గరువతనంబు వాసి పో నెంచెదవో. 31

క. బరిదప్పి తప్పుచేఁతలఁ, బొరలక యిపు డోడినట్టిపొలఁతుకఁ దే నీ
యఱచేతఁ బండ్లు వచ్చినఁ, గఱతువుగా కిక్షుకార్ముక ప్రతిపక్షా. 32

చ. అని యనిమేషభూరుహసుమాసమదామలలామవాసనా
ఖని యగుపార్వతీధవునికంఠమునం దగిలించినట్టికాం
చనమణిరుచ్యమాననిజశాటిచెఱంగులు గూడఁ బట్టి నీ
పని యన నెంత వేగిరమ పన్నిద మి మ్మని తీయ నయ్యెడన్. 33

ఉ. సత్యవచోవిశేషపరిషక్తుఁడు గావున నోడియుండిరో
యత్యధికుండు దేవుఁ డని యంజనిదౌష్ట్యము చూచి మెచ్చిరో
భృత్యుఁడు వీఁడు మాధ్యమునఁ బేశలుఁ డంచు ననుగ్రహించిరో
మృత్యుమదాపహంత యురరీకృతభూసురధూర్తమార్గుఁడై. 34

సీ. నిబ్బరంబునఁ వచ్చి నిలిచినయూఁకును, వెలిగిబ్బ యిరుగెలంకులకు దాఁట
గమనవేగంబున భ్రమసి కేయూరంపు,దండహూకములు వక్త్రములు తెఱువ

నెగసి చివ్వునఁ గ్రంథుగగనవాహిని ప్రేఁక, మున జటాజూటంబు వెనుక కొరగ
జాఱ హస్తసరోజసన్నిరుద్ధాంతమై, పెళపెళఁ బసిదిండివలువ మెఱయఁ

గీ. బతనభయసమాలింగకపర్వతేంద్ర, కన్యకాబాహువల్లరీగాఢవేష్ట
నప్రదీపితాశ్రితకల్పనగము వేగ, సంభ్రమత వచ్చి హరుఁడు సాక్షాత్కరించె. 35

సీ. ఎంతదూరము పోవు నీశ్వరుం డని కేరి, విహగేంద్రుఁ బోడెంబు వెడల విడువ
నచ్యుతుం డెచటికో యరుగుచున్నాఁ డని, బమ్మ యెక్కలతేజిఁ బరువు దోల
గజాదంత వెడలిపోయెఁ జుమియంచు సురేంద్రుఁ, డైరావతంబుఁ గాలాడిపఱవ
నింద్రుఁ డూరక పోవు నెచటికో యని వహ్ని, పొట్టేటివారువంబును గదల్ప

గీ. వాఁడె శుచి యంచు యమదైత్యవరుణులాత్మ, వాహనంబులు జోడింప వారిఁ గూడఁ
బవనపాలసత్యపశుపతుల్ఘనవరూథిఁ, బరఁగుతమసాహిణముల నిబ్బరము చూప. 36

వ. చేర వచ్చి రప్పుడు. 37

క. గజగజ వడఁకుచు భూసురుఁ, డజగవధరుఁ జూచి సాధ్వసావేశమున
న్నజనంబు మఱచి యుండిన, రజనీకరమౌళి సాదరముగాఁ బలికెన్. 38

ఉ. ఓవసు మెచ్చితి భూసురవరులోత్తమ నెత్తమునందు నీవు నే
నోడితి నీవు గెల్చితి సమున్నతి నన్నతిరోషవృత్తి నీ
వాడినయంతపట్టు సహజార్థము యర్థమహాభిలాషివై
యోడినపన్నిదం బిడక యుండినఁ జండినకోఁ దలంపరే. 39

క. అరిపురము లభ్రచరములు, గిరికార్ముకకేలిఁ గలన గెలిచిన నన్నున్
ధర నాటపాట గెలిచిన, నిరుపమసాహసికమణివి నీకుం జయువే. 40

క. అని భయము దీర్పఁ దీర్పన, దనుజాంతకు నంతకుం బదంబునఁ బ్రహరిం
చిన యధ్వరోపరంతకు, మునుకొని దండప్రణామములు చేసి తగన్. 41

గీ. పూలు వేసినవాని నిర్మూలపఱచి, ఱాలు వేసినవాని హారాళి మైన
లీలఁ గరుణించితివి దయాశీల నీకుఁ, జాల నపరాధి నంచు నాకేల వెఱవ. 42

ఉ. ఓపరిమాత్మ సన్నుతగుణోన్నత యున్నతలంపు లేల ల
క్ష్మీపతిసేవ్యమాన మగు మీ జగదద్భుతమూర్తిఁ గంటి నా
పాపము లోప మయ్యెఁ గడుఁ బాత్రచరిత్రుఁడ నైతి నింక నీ
శ్రీపదపంకజాతములు చేరుపవే కృప వేగ నావుడున్. 43

శా. ఓహో నిల్వు పయోరుహాసనకులోత్తంసంబ సత్యాహత
వ్యాహారంబులు పల్కు నాగితివి ఔ గాయెం జుమీ నీ పరా
రోహాసత్త్వము నీవు నైకొనక కోర్కుల్ మీఱఁగా ముక్తికాం
తాహారాళిసుఖంబు గోరెదవు జూదం బాడితే దీనికిన్. 44

ఉ. ఆడితి మున్ను బొంక నని యక్షవిచక్షణవృత్తి నేల బొం
కాడెద వాడకాడకు నలాసనవంశపయోధిచంద్ర నే
నోడినయంతె కాక మఱి యున్నపదార్థము లీయ నేర్తునో
పాడియె నీకు వేఁడ సరిపన్నిదగాండ్రు హసింప నియ్యెడన్. 45

వ. అని యనేకప్రకారంబుల నాతనితో మేల మాడి యి ట్లనియె. 46

ఉ. భూసురవంశపావన యపూర్వతరంబునుగాదు ముక్తికాం
తాసుఖ మేల కోరెదవు దానికి సందియ మింక మానుమా
దాసుఁడ వీవు నాదివిజతామరసాక్షి గ్రహించి మానసో
ల్లాసము నొంది ముమ్ములఁ దలంచుచు నుండఁగఁ గొన్నినాళ్ళకున్. 47

క. అని పలికిన విని భూసుర, తనయుఁడు సాష్టాంగ మెరఁగి తగ ని ట్లనియె
న్నినుఁ గనినయంత ముక్తికి, ననుమానమె తెలియఁ జాల నైతిం జడతన్. 48

మ. అపరాధంబులు పెక్కు చేసితి మహాహంకారకామ్యక్రియా
విపులాంభోనిధిఁ గ్రుంకువెట్టి జడతావేశంబున న్మిమ్ము ది
వ్యపథోద్వృత్తినిఁ గొల్వ నైతిని మనోవాక్కాయకర్మంబులం
జపలాత్ము న్ననుఁ బ్రోవ మీదయయ కా సాక్షాత్కటాక్షేక్షణన్. 49

మ. నిలుపం జాలను నీశివాఖ్య మదిలో నిక్కంబుగా నీకథల్
బలుకం జాలను వాక్కులన్ వెలయ నీపాదాబ్జసంసేవనల్
గెలువం జాలను దేహకర్మములు దుష్కృత్యాత్ముఁడన్ నామన
శ్చలనంబు ల్దొలఁగించి ప్రోవవె శివా సద్భక్తరక్షాచణా. 50

ఉ. దేవ మహానుభావ జగతీధరకార్ముక దుర్భవాపహా
మావరరోప భక్తజనమానససారసలోకబాంధవా
గోవరవాహ దుర్వినయకుంతితకాననదావపావకా
ప్రోవఁగదయ్య మృత్యుహర మూర్ఖుని నన్నొకకాశ్యపీసురున్. 51

సీ. ప్రణవవృత్త్యభిరామ రామాసహితవామ, వామాహిరాడ్దామ సామకామ
రజనీచరకిరీట రసజాసనకరోట, గగనగంగాజూట నిగమఘోట
యచరచరాధార యచలాధరాగార, నిరధితూణీర నిగమసార
దురితాభ్రవాతూల కరధృతాసమశూల, నాగాజినదుకూల నయవిశాల

గీ. దళితభవసైన్య యాదిమధ్యాంతశూన్య, హితజనశరణ్య సర్వలోకైకమాన్య
నిరుపమాగణ్య విస్ఫుటానేకపుణ్య, సత్కృపానన్య దీనరక్షావదాన్య. 52

క. జయజయ శర్వ సదాశివ, జయజయ రతిరాజవిజయ జయజయ మృత్యుం
జయ జయ మాం జయపాలా, జయశీలా సకలభక్తజనతాలోలా, 53

వ. అని యనేకప్రకారంబుల నుతింపుచుఁ గరతలకమలాంజలీబంధప్రసిద్ధసిద్ధాంతానంద
దేదీప్యమానమానసుం డై యున్న యవ్విప్రకుమారుఁ బల్మాఱు గారవించి దదాహ్లా
దంబగునట్లుగా నభయం బొసంగి పవఁపడి యమరలోకసాంద్రతరంగిణీంద్రచంద్రుం
డగు నింద్రు నిస్తంద్రత నాలోకించి విరించిప్రముఖాంచితపదపంకజుం డగు శంకరుం
డి ట్లనియె. 54

క. వినుము సురేశ్వర భూసుర, తనయున కిపు డేను మెచ్చి తగ నిచ్చితి రం
భను వానికి నెల విమ్మా, వనజాసనకులవరేణ్యావర్ధను నెనయన్. 55

గీ. అనిన విని పాకశాసనుఁ డామహేశుఁ, జేరి దండప్రణామము ల్సేసి పిదప
నూరుజితరంభ కఠినవక్షోజకుంభ, హసితకరికుంభ యగురంభ కనియెఁ గాంచి. 56

క. ఓనాతి యీమహీసుర, సూనునకు నభీష్టకామసురతక్రీడా
మానసుఖ మొసఁగి రమ్మన, వానలినాక్షియును మంచి దని మ్రొక్కి తగన్. 57

వ. అట్టు లంపె. మహేశ్వరుండును నిఖిలామరసమేతంబుగా నంతర్ధానంబుసేసె నమ్మ
హీసురసూనుండును నాదివిషన్నారీరత్నంబు నవలోకించి చేరం జనుదెంచి విస్ఫుట
ప్రౌఢాలింగనం బొనరించి పునఃకృతపరీరంభనంబు న్వేలయ వెలయుచుండి ర య్యి
రువురు. 58

సీ. చందనమాలూరమందారకేయూర, తిందుకాశోకమాకందకుంద
కేతకీవకుళకంకేళికాననసప, తాలహింతాలజాతీలవంగ
ఘనసారకదళీకాక్రముకామలకనింబ, జంబీరబదరీరసాలసాల
ప్రముఖపుష్పితఫలసత్ఫలితపల్లవిత, విస్తారభూమీరుహతతుల వెలయు
గీ. నట్టితత్కాననమునందు నవ్యకీర, రవము లుప్పొంగ నిందిందిరములు మెలఁగఁ
గోకిలలు గూయ మృగములమూఁక డాయ, మరుఁడు సుమశరమున నిరువురను నేయ.

క. ఉపవనమునఁ బోలె విహా, రపరవశు లగుచును దిరిగి రయమతి నతిర
త్యుపటితి సమరతి మతి మతి, నిపుణతఁ బెనఁగొనిరి చెలఁగు నేర్పులకొలఁదిన్. 60

వ. ఇట్లనన్యాపూర్వలావణ్యాతరకరకంకణఝుణఝుణత్కారనినాదంబు లెసఁగం గాఁగి
లించుచు నిబ్బరికక నుబ్బి గొబ్బున గుబ్బటిల్లుగబ్బిగుబ్బల నురంబునం బొరయ నురుము
చుఁ గంధరాపరీరంభణంబుల మొగంబు మొగంబునం జేర్చుచుఁ దిరస్కృతకిసలయ
బింబాధరపరసమ్మదులసన్మాధురీధురీణామృతంబు లోలుక మదనకదనదాహంబు దీర్చు
చుఁ బడపడనసుధారసంబు గ్రోలుచు రదనక్షతంబులు గావించుచు నంతకంతకు నెక్కు
డై నిశితాంబరమరంతలతాంతిమార్గణగణాగణితాగ్నికీల లుద్ధతి నొలయింప హా మ్మని
బిట్టొదవుతమకమ్మునఁ గ్రమ్ముకొను బిగిచన్నిట్టల దిట్టంబున దిట్టంబుగ బెట్టైరయఁ
గిక్కుటిలునఖశిఖిచితమహారజతకంచుకం బవియ నుట్టిపడునిట్టూర్పు లుల్లసిల్లఁ బయ్యె

పారావారాంతరచలన్మంధరధరంబు తెఱంగెఱింగించుమురువునఁ బెనంగుచుఁ గుచ
మండలనఖక్షతార్ధచంద్రోదయంబు లుప్పొంగ మందస్మితచంద్రికలు వెలుంగ స్వేద
కణతారకామండలంబు వెలయ నేత్రకువలయంబులు ప్రకాశింపఁ జివురాకుశయ్యం
బవ్వళించి యించుక నిదురించి మేలుకాంచి హస్తారుణోదయకిసలయంబులఁ గలితా
లకాంధకారంబులు వోలంగ సవరింప సంతోషణంబుల ముఖకమలంబులు వికసింపఁ
గంచుకోత్తరీయోదయరాగంబులు చక్కఁగాఁగఁ గుచకోకంబులుడాఁగ స్వేదకణనఖ
క్షతతారకాబ్జంబులు గ్రుంక మానసానందామృతాననిషేచనానంతరనిటలతట పూర్వ
దిగ్ధృతకుంకుమవర్తులతిలకాబ్జబాంధవోదయానంతరంబున. 61

. ఆసుదతి ముదమెలర్పను, భూసురసుతుఁ గౌగిలించి హితమతిఁ బలికెన్
ఏసతి పుణ్యవతియొ నీ, తో సురతము నిరతమెనయుఁ దొంటిఫలమునన్. 62

. ఈతీరున సురతవనముల, చేతను దనియంగ నెఱుఁగఁ జెప్పెడి దేమీ
రాతిరి పగలై పగలే, రాతిరియై వెలయుచుండె రతిపరవశతన్. 63

. మనసిజకేళికి భూసుర, తనయా నీసాటి రారు దలఁపఁగ నేలా
యనరాదు వాని దాసులు, వినుమా నలకూబరాదివిజయవిశాలుల్, 64

. అని దివిజకాంత భూసుర, తనయునిఁ గీర్తింపుచుండెఁ దా మోహితయై
విను సుగుణ నీవు గావున, నను బొగడితి వనుచు ననియె నాభూసురుఁడున్. 65

. అపుడా ద్విజుఁడును దివిష, చ్చపలాయతనయనఁ గూడి చనుదేఱఁగ నా
విపులారణ్యముచెంగట, నుపమాహార్యమగుపురము నొక్కఁడు గాంచెన్. 66

. కాంచి తత్పట్టణంబు చేరం జనుదెంచి. 67

. అచ్చట సుఖులై వారు వి, యచ్చరరాడ్భోగ మెనయ నతులప్రౌఢిన్
బచ్చవిలుకాని కేళుల, నిచ్చమెయిం జరపుచుండి రిరువురు వెలయన్. 68

ఆశ్వాసాంతము.

వ. ఘనఘన నవ్యనవ్య పితకంధరకంధర దానదాన వే
ధనధన తప్తతప్తకృతతారకతారకధామధామ వా
రణరణరంగరంగపరిరాజితరాజిత దారుదారు కా
ననవన ధీనధీనవృషవాహనవాహన సోమశేఖరా. 69

మాలిని. గగనపురజిగీషా కాలకూటాన్నతోషా
నిగమశిరసువేషా నేకపుణ్యప్రభాషా
యగణితఫణిభూషా హార్యచాపానునీషా
విగతసకలదోషా విస్ఫుటానన్యపోషా. 70

క. మోహజ్వరభైషజ్యస, మ్మోహితకైలాసరాజ్య మేదురతేజా
జేహీయమానదానవ, బాహాధార్ష్ణ్యత్రిదివపాలకపూజ్యా. 71

గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధలబ్ధవర్ణవర్ణనీయకవిత్వతత్వధౌరేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానమానస సకల విద్వజ్జనవిధేయ రుద్రయనామధేయప్రణీతం బైననిరంకుశోపాఖ్యానం బనుమహా ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

నిరంకుశోపాఖ్యానము.

చతుర్థాశ్వాసము.

శ్రీరమణీరమణీయప
రీరంభస్నేహవిస్ఫురితసాయక ని
ర్ధారితసుమనస్సాయక
భూరికృపావేశ కందపురసోమేశా. 1

గీ. అవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామాదిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పల్కె నాభూవరేణ్య, శేఖరునితోడ వాక్యవైచిత్రి మెఱయ. 2

క. ఆరీతి నతఁడు దివిషు, న్నారీతిలకంబుతోడ ననువుగ సురతా
పారవ్యాపారశ్రీ, పారగభావమున భ్రాంతిపడి వర్తిలుచున్. 3

వ. ఒక్కనాఁడు తనతోఁ గ్రీడింపఁ ద్రిదివంబుననుండి వచ్చినయయ్యచ్చరలేమయుం
దానును విలాసార్థంబుగఁ బురంబు వెడలి. 4

సీ. సరసీరుహానవీనతరసీధురసపాన, ఘసలసుందరగానభాసమాన
మసమానసహకారలసమానఫలవార, ససమాదరకుమారసమదకీర
మవనాదరణదారపవనాలసవిహార, ఘననాగవిస్ఫారభవ్యహార
మవమానలవదూరపవమానసంచార, ఘనమాంద్యవిస్తారఫణివిహార

గీ. మంచితవిహంగమమురాజహంసచంచు, దళితఫలసారజలపూరమిళితఫలిత
కలితఘనశాలినవశాలిఖండమండ, లావరణదీవ్యమానముద్యాన మొకటి. 5

గీ. చూచి యచ్చోటిమహిమకుఁ జోద్యపడుచు, ముమ్మరంబుగఁ బూఁదేనెముసురు గురియ
నచ్ఛతరగుచ్ఛములమీఁద నళులు గ్రమ్మ, దెప్పరం బగులేఁదీఁగెచప్పరమున. 6

సీ. వదనచత్వరవిస్ఫురత్వరరసజ్ఞారవో, న్నిద్రతాదిక్కులముద్రుజంబుఁ
గనకకఠినఘుణశ్రాకారసముత్ప్రేత, పంచాంగుళప్రియంభావుకంబు
మధురాధరోష్ఠసమంతాన్నిపీడనా, ద్ధత్యానుకంపావితంపచంబు
నజ్ఞాతపూర్వరతోన్నత్యపురుష, క్రమణయాచ్ఞావచోభ్రంలిహంబు

గీ. నాఁగసుపేతంబు సక్షి యుక్కమలముఖియు, నామహాసురత్నయుండు వంతఁ జాల
కలసి నలయుతదివ్యాంబరావృతాంగు, లగుచుఁ దనుచేతలనుఁ దామె నగుచు నుండె.

ఉ. జాతికుంతలంబులుఁ బొసంగఁగ దువ్వుచుఁ జల్వపయ్యెదన్
దోరపుఘుచ్చెలిందువులఁ దూలఁగ పీవుచు వీడియంబుక
ర్పూరపుఁబాకన ద్రిశలఁ బొల్పుప నించి మనోభవాహవో
దారకళావిశారదుఁడ వౌదువురా యని తన్ను మెచ్చుచోన్. 8

వ. యదృచ్ఛగా నభోమార్గంబునం జనునారదుం గాంచి యాచిగురుఁబోఁడి కతం
డి ట్లనియె. 9

సీ. కారుణ్యరసపూర్తికమనీయతనుయష్టి, చిగిరించె నా జటాశ్రీ దలిర్ప
నమ్మృతమకీభావ భూరి భస్మవిభూతి. ధవళితాంగమునేచి దివిఁ జెలంగ
హస్తాంబుజంబుపై నాడుచున్నదపరం,పర నాఁగ రుద్రాక్షమాల పెనర
నముదంచితాంచజలధి ఘూర్ణిలుమాడ్కి, మారుతాహతిచేత మహతి మ్రోయ
గీ. ప్రకటతేజోవిశేషంబు బాలసూర్యు, సృష్టి గావింప నయనసంతుష్టి గాఁగ
నరుగుదెంచుచు నున్నవాఁ డత్రపీఠ, నితఁ డెవ్వాఁడు దివిజపూర్ణేందువదన. 10

క. అని యడిగినభూసురసుతకుఁ, గనుసన్నయొనర్చి దేవకాంతామణియున్
మునికుంజరుం డెఱింగెను, తను దంభగ నతని విప్రతనుజాతునిగన్. 11

ఉ. భూసురపుంగవుండు మునిపుంగవుఁ గన్గొని యీతఁ డెవ్వఁడో
కా సురకాంత యంచుఁ బలుకం గనుగీటె స్వనామగోపనే
చ్ఛాసముదీక్షతన్ దివిజసంయమియున్ దెలిసె న్వ్రతోత్సవా
భ్యాసుల సంతతోక్తిపరిహాసుల వారలనర్మకర్మముల్. 12

వ. అప్పుడు నారదుండు తననునంబున. 13

క. ఇది నాఁటనుండి యీతని, మదనక్రీడావిశేషమధురిమగుణసం
పద పెడి రాదు నిర్జర, సదనమునకు ధాత్రి విడిచి సతతము నారా. 14

ఉ. ఉండిన నుండనీ యితనియొద్ద మనోభవకేళిలోలయై
యుండక మున్న నెంత యిఁకదుర్గుణమాషిత గాక మా కయో
నంప మనంగరాదె వెసఁ దానును వాఁడును వచ్చి కైతవో
ద్దండత చూపఁగాఁ దగునె తాపసముఖ్యులతోడ దుష్టతన్. 15

శా. కానీ దీనికిఁగా నొకానొక ప్రసంగం బింద్రునొద్దన్ దగన్
మానప్రాప్తిమఁ జెప్పి కొంతకలహంబుం బెంచఁ జోటుండఁగా
నానాభూములఁ దేఁగ నేటికి స్పృహా నాకంబు చేరం జనం
గా నిట్టిస్పృహనే దేశ యరిచుఁ దనియె న్గాతూహలాభ్యున్నతిన్. 16

వ. అంత నక్కాంతాతిలకం బాతనితో ని ట్లనియె. 17

ఉ. ఎక్కడివాఁడ వోయి యొకయింత యెఱుంగవు బుద్ధికౌశలం
బెక్కడ కేగె నాలుకపయి న్నవుగింజయు నానదట్టి బ
ల్లక్కరి నారదుం డతఁడు దైవతమార్గమునందు నేగఁగా
నక్కట నన్నుఁ బేర్కొనితి వాతఁడు విన్న ననర్థమొందదే. 18

క. ఆతఁడు విన్నప్పుడె పురు, హూతుఁడు వినుటయును బుద్ధి నూహింపు శచీ
నేత విని నేని వెత యగు, చేఁతయె కాఁ దెలిసికొనుము సిద్ధము గాఁగన్. 19

గీ. మనము చేసినసుకృతసంపద నతండు, వినక పోయిన బ్రదికితి మనఘవర్య
విన్నయప్పుడె యొకకీడు వెదకుఁ గాని, మాని పెట్టినతంత్రంబుఁ గానలేఁడు. 20

క. ఆమాట విని యొకించుక, భూమీపతి నవ్వి మౌనిపుంగవ కరుణా
ధాముఁ డగు నారదునకే, భామామణి యింత యేల భయపడియె నొకో. 21

వ. అని యడిగిన ధర్మశీలునకుఁ బులహుం డి ట్లనియె. 22

సీ. దివిజకాంతామణి యవనీస్థలంబున, కరుదెంచు టపరాధ మౌన కాదె?
యదియునుంగాక మోహావేశమున మర్త్యు, ననుభవించుట నేర మౌన కాద?
యింతమాత్రమె చాల కేప్రొద్దు వానికి, ననుకూల యగుట తప్పౌన కాద?
యది కారణంబుగ నమరేంద్రుసేవకు, నరుగమి యాగడం బౌన కాద?
గీ. చూడుమా యెన్నివిధములఁ జూచికొన్న, రంభయెడ దుండగమె ధరారమణవర్య
యది యెఱిఁగి చేరరాదయ్యె నమరమౌని, కొండెగానితనానకు గురువు గాన. 23

గీ. భూసురవర్యున కొకనాఁడు పోయి కౌఁగి, లిచ్చి రమ్మని పంపినాఁ డింతె కాని
సంతతము వానితోఁ గేళి సల్పుమనుచుఁ, బనిచెనే తన్ను లోకైకభర్త యైన. 24

క. ఈమాటలు ముని దివిజ, స్వామికి వినిపించెనేని జననాథ యతం
డేమని శాసించునో యని, యామానిని యతని కంత యలికెం జుమ్మీ. 25

వ. ఇది యిట్లుండె నట నారదుండు చని యెదుట హాహాహూహూముఖ్యవిఖ్యాత
గాయకగేయనవీనమాధురీఝురీతరంగనినదాయమానమేనకాద్యప్సరఃపాత్రవిచిత్రకంక
ణఝుణఝుణత్కారచామీకరమేఖలాకింకిణీఘుళీఘుళీనూపురకలకలధ్వనులచే సంతసిం
చుచు సంతతవందమానత్రయస్త్రింశత్కోటిదేవతాసంసేవ్యమానుండై రత్నసింహాస
నంబున నాసీనుండై యున్నసహస్రలోచనుం గాంచి నిలిచిన 26

క. మునినాథుఁ గాంచి సురపతి, ప్రణుతసమారాధనార్ఘ్యపాద్యాదివిధు
ల్వినయమున నొసఁగి యర్హా, సనముఁ గూర్చుండ నునిచి సలలితబుద్ధిన్. 27

క. మునియనుమతిఁ దానుచితా, సనమునఁ గూర్చుండి సత్క్రియాసంగంబున నో
యనఘాత్మ యెచటి కరుగుచుఁ, జనుదెంచితి రిటకు నాదుజన్మఫలముననన్. 28

క. అన విని ముని దరహసితా, ననమున సురలోకనాథ నానాదిశలం
జని భువిని జిత్ర మొక్కటి, గని వచ్చితి మీకుఁ దెలుపఁగాఁ బనిగలనై. 29

క. మునినాథ యేమిచిత్రము, గనుఁగొంటివొ యానతీయఁ గదవే యనిన
న్వినవోయి నముచిసూదన, యనిమిషతరుణీలలామ యవనీస్థలిఁ బోన్. 30

క. అలనాఁటనుండి ద్విజునిం, గలఁగొని యిట రాక యుండెఁగా దానికి వా
యిలవేల్పు యిలువేలుపు, బలభేదన యేమిచెప్పఁ బనియున్న దికన్. 31

క. సురతిసయులసురభోగము, నిరసింపఁగ వింటి దాని నేమనఁ గల మో
సురనాథ నిన్ను యనవలెఁ, బరిపాలన యిట్లు చేయఁ బఱపితి వనుచున్. 32

గీ. కాన నీభోగసంపద ఘనము లిచట, సొంపు పెంపును రంభకు నింపు పుట్ట
దనుచుఁ దోఁచుచు నున్నదో యనిమిషేంద్ర, మానవులమీఁది యధికసమ్మదము చూచి.

చ. మనసులకూబరాదు లవమానము నొందెద రందు నాఁడె యో
యనిమిషలోకనాథ యది యాధరణీసురపుత్రుతోడ నా
డినవచనంబు లెల్లఁ బ్రకటింపను నట్టివి బైట పెట్టఁగా
మునులకు మాకు నేల పను మోహముగా కద్ది దానిపాప మే. 34

చ. అన విని వజ్రి మండిపడి యారా నవ్వు నారద యద్దురాత్మురా
లనిమిషలోకభోగభర మల్పముగాఁ దలపోయ కున్న న
మ్మనుజుని బాయ కున్నె బళి మంచిది దానికి నేన గర్వముం
బెనిచితి నిన్నినాళ్లు నిఁకఁ బెద్దఱికం బోకయింత కుంచెదన్. 35

ఉ. ఓమునిసార్వభౌమ సరసోక్తుల బాపనిమిండగాని
నే మని నింద సేసె జగదీడితరూపవిలాససంపదు
ద్దామశరీరులం ద్రిదశధామకుమారుల లంజసాని నే
ర్పో 'మనస శ్శునాం ఘృత మరోచక' మన్నలు కాచరింపు నే. 36

సీ. యజ్ఞతంత్రములందు హవిరన్నములచేతఁ, బుంఖీభవించినపొట్టక్రొవ్వు
జగదేకసౌందర్యచాతుర్యములచేత, దుర్వారతర మైనగర్వరేఖ
సురతనూజులతోడిసురతసంసర్గచేఁ, గంపళించినమహానందగరిమ
నిపుణత దీపించునృత్యనైపుణిచేతఁ, బెంపొందించినపెద్దఱికము
గీ. సరససంగీతసాహిత్యపరిచయమును, బ్రథను చెందినబహుమానపాత్రవంబు
కొంత దివ్యులలోపలఁ గొఱఁతవడఁగఁ, గొఱఁత వేయింతుఁ గను దీనికొఱకు దాని?

వ. అని పల్కు నవసరంబున. 38

సీ. మోవిపైఁ గనిపించుములువాఁడిపలునొక్కు, లోగిఁ జిన్నికెంపులసొగసుఁ జూపఁ
చెక్కులపై జాఱు చెమరుకుంతలములు, మకరికాపత్రసంపద వహింప
జిగిగుబ్బచన్నులఁ జిబులుగందపుసరు, ల్జిలుఁగుఁ బయ్యెదలోనఁ జెంగలింప
నలువొందునునుమేని నవఖాంకురములు, బాలేందురేఖల పస హసింప

గీ. జాఱుఁగొప్పున ముడిచినజాజివిరుల, తావి తనతోడి యచ్చరతలిరుఁబోండ్ల
కైశ్యకల్పప్రసూనసౌగంధ్య మడఁప, రంభ చనుదెంచె దేవతారాజసభకు. 39

గీ. వచ్చి భయభక్తు లెసఁగంగ వాసవాదు, లైనపెద్దల కొకపాటి యాననంబు
వంచి మడిసందులను హస్తవారిజంబు, లిడ యొకించుక వెనుకకు నేగి నిల్చె 40

క. తనజాడ లన్ని యచ్చటఁ, గని వచ్చినయట్టిమౌనికంఠీరవు న
య్యనిమిషసంయమిఁ గని య, య్యనిమిషలోచనను హృదయ మట్టిట్టయ్యెన్. 41

ఉ. అప్పుడు వాసవుండు కడు నాగ్రహ మొప్పగ నత్తలోదరిం
దప్పక చూచి నిన్ను వసుధామరసూతికిఁ గౌఁగిలిచ్చి నే
నప్పుడ ర మ్మటంటి హరునాజ్ఞ యలంఘ్యము గానఁ గోర్కి మై
నెప్పుడు వానితోడ మది నిష్టము సల్పుచు నుండు మంటి నే. 42

క. ఏమీ వరచామీకర, భూమీధరకటకకుంజపుంజక్రీడా
సామీచ్యము మానవ, ధామవిహారంబుఁ బోలదా దుష్టమతీ. 43

గీ. చంచలింప కిట్టి సాహసకృత్యంబు, చేసినావు గాన నోసి పోయి
భయదరూప మైన పాషాణ మై పుట్టు, పల్లవుఁడు వసించుపట్టణమున. 44

క. అని శాప మొసంగిన యా, య్యనిమిషవిభుఁ జూచి రంభ యత్యంతభయం
బున సాగి మ్రొక్కి కరుణా, జనకంబుగఁ బలికె నముచిసంహారకుతోన్. 45

ఉ. ఈమహనీయశాపమున కెయ్యది యంతము చెల్ప వయ్యయో
యామరలోకనాథ సదయంబుగఁ జూడఁగదయ్య యోశచీ
వామదృగీశ వాకలుషవర్తన మెన్నకు మయ్య యోసురి
స్వామి యటంచు వే పగల సన్నుతి సేసె నార్ద్రచిత్తుఁడై. 46

క. రమణీ తప్పదు నావా, క్యము పాషాణత్వ మొందు మదియెన్నటికిం
దుమురై ధరణీస్థలిఁ బడు, నమరంగ శాపమును నాఁటి కంతము నొందున్. 47

వ. పొమ్ము ధరిత్రిని బుట్టు మని నియోగించి కొలువు చాలించి శచీకాంతుఁ డంతః
పురంబున కరిగె సురగరుడోరగాదు లందఱుఁ దమ నివాసంబులకుఁ జనిరి తదీయ

విద్వేషిణు లనుకలభాషిణులు కొందఱు సంభృతానందులై గృహంబున కేగిరి తదీయ సఖు లగు సరోజముఖులు గొందఱు వెందురుచు వెంటను చనుదెంచి రప్పుడు సంధ్య సముత్థితాసంధ్య యై వారల మగుడించి పురము కేతెంచి నిరంకుశుని గాంచి శోకకారణం బాపలేక. 48

ఉ. జగజమునీంకేనుసాయకుముంపఱ మంచరామరా
చలపరిమాణ మైనకిగిచ్చిన యూర్పులఁ బిచ్చలింపఁగా
జాలిక యేమి చెప్పఁ గావతఁ శోకతటాకము చాల నిండి రెం
డులుకులఁ బాఱెనో యనఁగ నశ్రుకణంబులు జాఱెఁ గన్నులన్. 49

వ. ఇవ్విధంబున నివ్వటిలు నెవ్వగల నేడ్చునమ్మామణిం జూచి యతం డిట్లనియె. 50

ఉ. ఇరయ విషాదహేతువున నీ తెలిగన్నుల నశ్రుబిందువు
ద్రొరఁగ దెఱుంగ మెన్నఁడు కుతూహలకారణబాష్పజాలము
ల్గురియుదుగాని నేఁడు కనుఁగొల్కులవెంబడి నశ్రుపూరము
ల్వాఱఁగ నిట్లు నేడ్చెదవు వారిజలోచన యేర్పఱింపవే. 51

చ. తలఁపున మాటలం గ్రియలఁ దామరసేక్షణ నిన్నెకాని యే
పొలఁతుల నొల్ల నీనిజము పుష్పశరాసనుఁడే యెఱుంగు మొ
క్కాలమున నున్న నేరము లోకానోకనాఁథును జేయ వీయెడ
న్దెలియదు శోకహేతువు విచలశిరోజ యెఱుంగఁ జెప్పవే. 52

క. అని యడిగిన భూసురునకు, ననిమిషవేశ్యాలలామ యాద్యంతంబు
న్వివరించి మగుడ నేడువఁ, దనదుప్పటి మొగము దుడిచి తగ ని ట్లనియెన్. 53

ఉ. ఇంతె కదా లతాంగి మఱి యేమొ యటంచు విషాద మొందితిం
జింతిల నేల యిప్పటికి శీఘ్రమ శాపవిముక్తి చేసెదన్
జంతొరరింప కీక్షణము జూపయి నిల్వము భీకరంబుగా
నెంతయు నిష్ఫలంబుకద నేన యెఱుంగుదుఁ బైవిచారమున్. 54

చ. అన విని శుష్కహాసవదనాంబుజ యై సురకాంత పల్కె నో
యనుపమరూప నీమహిమ లట్టివి యేఁగవ శాపమోక్షణం
బొనరఁగ నిట్లు చేసెదనొకో యొకయింత నచింపరాదె నా
మనము విషాద మార్ప యొకమాటను నంటివొ లేక తథ్యమో. 55

వ. అని పల్కిన నతండు. 56

సీ. అతివ మాట యొకటి యప్పల నొరించు, చేఁత యేది యైనఁ జెప్ప నేల
మాటకన్నఁ జేఁత మట్టు గాదన్నను, జేఁత నమసరించి తెలఁగ వలదె. 57

నీవీమాటకు సందే, హావిర్భావంబు నొంద కబల కఠోర
గ్రావంబై పుట్టుము నా, నావెలఁదియు నట్లు చేసె నాపురముకడన్. 58

క. శతతాళదఘ్నమగున, య్యతులగ్రావమ్ముఁ జూచి యప్పుడు భయసం
గతులై యాశ్చర్యసమా, యతులై గజగజ వడంకి రచ్చటిజనముల్. 59

క. అదిరా యౌన్నత్యభరం, బిదిరా విస్తారగరిమ వీక్షింపఁగ ని
ట్లదిరా కాఠిన్యగుణం, బదిరా యిది కొండ గాక యశ్మమె తలఁపన్. 60

సీ. అస్మదాదులతోడ నాకృతి దాల్చిన, భాగ్యదేవతయొ యీ ప్రస్తరంబు
కాక లోకం బెల్లఁ గబళింప వచ్చిన, యాదిశక్తియొ యీమహాదృషత్తు
బలిసద్మరంధ్రంబు వెలువడి యెగసిన, యురగేంద్రుఁడో యీదృషోపలంబు
దుస్సహానిలగతిఁ దునిగి రాలినకాంచ, నాద్రిశృంగంబొ యీయశ్మరాజ
గీ. మీసమున్నతశిల నీరజాసనాండ, సదనసంస్థాపితోజ్జ్వలస్తంభ మొక్కొ
యీభయంకరపాషాణ మినజబాహు, దండకలితసముద్దండదండ మొక్కొ. 61

వ. అని యనేకప్రకారంబుల వితర్కించి యిది మహాదుర్నిమిత్తంబు గాని వేఱొండు
గాదని నిర్ణయించి నిజనివాసంబుల కరిగి రంత దైవవశంబున. 62

ఉ. మందరధీరుఁ డన్యనృపమర్దనుఁ డాపురమేలురాజు శ
త్రుందముఁ ద్రొక్కినాఁడు పరితోషభరంబున మంత్రులెల్లఁ జూ
డం దగ దన్న మానక హఠాత్తు హయోత్తమ మెక్కఁ డెక్కి వ
చ్చెం దురుసీలు కొన్ని తనచేరువ రా నుపలంబుఁ జేరఁగన్. 63

. చనుదెంచి నయనగోచర, మును వాగ్గోచరము గాక భువనాద్భుత మై
తనరుబలుఱాయిఁ గనుగొన, జననాథునిమది కొకింత జడుపుదయించెన్. 64

మ. అపు డచ్చో నొకరావిచెట్టున మనోజ్ఞాకారసంపత్తికి
న్విపరీతం బగు బ్రహ్మరాక్షసుఁడు నుద్వేగాతిరేకంబున
న్నృపచూడామణి నావహించె సచివు ల్నిర్విణ్ణులై చూడఁగాఁ
జపలాత్ముం గని పెట్టి యుండుఁ గద యస్వాపంబులై యాపదల్. 65

. ఒకలాగున మాటలు తొక, తొకలై వెడలంగఁ జొచ్చె దుడిదుడి నెందే
నొకఁడ చనఁ దొడఁగెఁ గన్నులు, పెకలించుక చూడ సాగె భీతి దలిర్పన్. 66

. స్వప్నంబునం దైనఁ జాపల్య మెఱుఁగని, సార్వభౌమునకుఁ జంచలత తోఁచె
నేకాంతమున నైన హెచ్చుమాటలు లేని, వసుధేశతిలకంబు వదరఁ జొచ్చెఁ
బరిహాసమున కైన దరహాస మొందని, నరనాథుఁ డూరక నవ్వఁ బూనెఁ
దలిరాకుఁబోఁడులొద్దను వికారము లేని, ధీరుం డహేతువికారుఁ డయ్యె
సూనృతమె కాని నాలుకఁ జొనుపనట్టి, నాయకాగ్రణి దబ్బఱ ల్గూయ సాగెఁ
బసిఁడిసమ్మాళిగలు లేక పాద మిడఁగ, ధరము పడు రాజు బరిగాళ్ళఁ బఱవ సాగె. 67

క. అప్పుడు మంత్రులు కార్యము. దప్పెఁగదా యనుచు మెల్ల ధరణీనాథున్
గప్పుక చని యంతఃపుర, మెప్పుడు చేరెదమొ యనుచు నీష దలంకన్. 68

సీ. కాలసర్పముఁ బట్టఁగడఁగు మాంత్రికులు నా, నొడిసిన నొక్కింత యొడియఁ బాఱి
ఘనమదేభముఁ గట్టఁ జనెడు మావంతులు నాఁ, దిరిగిన వెంటనే తిరుపుగట్టి
తీవ్రప్రవాహ మీఁదెడు పేఁతకాండ్రు నా, వెలిబోక కాక వెంబడిన పోయి
చిచ్చార్పఁగాఁ బోవు చేర్పమట్టములు నాఁ, జుఱుకు దాఁకినఁ బోక మఱియుఁ గదిసి
గీ. యొకవిధంబున మంత్రులు యుక్తిచేత, బ్రహ్మరాక్షసనిర్వేశభరసుదుర్ని
వారబహువిధచేష్టావికారశూరు, రాజవరుఁ దెచ్చి యంతఃపురంబుఁ జేర. 69

గీ. తోడుకొని వచ్చి యన్యులు చూడకుండ, నొక్కయేకాంతగృహమున నుండఁ జేసి
పదిలముగఁ గావలులు పెట్టి వెదకివెదకి, మాంత్రికులఁ దోడితే నహమ్మతిని వారు. 70

సీ. ఎంతమాత్రం బిది యీక్షణంబున లేదు, బంతి గావించెదఁ బ్రజ్ఞ మీఱఁ
బూనిక నప్పటి పూరి మంత్రించెనేఁ, బొమ్మన్నఁ బోదె యీభూమి వెడలి
మాతుము గా పోవు బేతాళుఁ డైనను, నా పేరు విన్న నిన్నాళ్ళదాఁక
దాని కేమాయె నెందాఁక నాలస్యము, తెప్పింపుఁడు విభూతి తేటగలది
గీ. యనుచు నొకనాఁడు నొక్కొక్కఁ డధికముగను, నించుకటుమించు గాఁ బంతగించుకొనుచు
వశదిశాబంధనము చేసి ధరణినాథ, శేఖరునిఁ జేరి మాంత్రికశ్రేష్ఠు లధిప. 71

సీ. నరసింహము జపింప నరసింహము జపించు, నాదిభైరవమున కదియె నుడువు
శతరుద్రియముఁ బూన శతరుద్రియముఁ బూను, హనుమజ్జపంబున కదియె చేయు
నీలకంఠముఁ బల్క నీలకంఠముఁ బల్కు, నంబాస్తవంబున కదియె నెఱపు
శ్రీరామముఁ బఠింప శ్రీరామముఁ బఠించు, నష్టాక్షరిని నెన్న నదియె యెన్ను
గీ. వీరభద్ర మెన్న వీరభద్రమె తెచ్చు, శరభ మన్న నదియె సంగ్రహించు
మనుజనాథ కడమమంత్రంబు లా బ్రహ్మ, రాక్షసునకు నీళ్ళు ద్రాగినట్లు. 72

క. మొదలఁ గడుఁ బౌరుషస్థితి, తుది నేమియు లేక జనులు దూషణ సేయన్
గముపులు కదుపులు గట్టుచు, మది లజ్జాపరతఁ జనిరి మాంత్రికు లధిపా 73

సీ. ఐతిహాసికమాళి యనిపించు నొకవేళ, నొకవేళ శుష్కతార్కికత నెఱపుఁ
బాణినీయపుఫక్కి వాదించు నొకవేళ, నొకవేళ వేదాంత మువచరించు
శ్రోత్రియాగ్రియవృత్తిఁ జూపించు నొకవేళఁ, నొకవేళఁ గడుజ్యోతిషికతఁ దనరు
సంగీతమాధురి చవిదేల్చు నొకవేళ, నొకవేళ సుకవితాయుక్తి వరలుఁ
గీ. జదువు నొకవేళఁ గావ్యము ల్నవరసఘణిలి, నుడువు నొకవేళ మంత్రము ల్బూర్ణ వేలు
సామవేదము నొకవేళఁ జదువుచుండుఁ, బ్రతిభ మీఱఁగ నా బ్రహ్మరాక్షసుండు. 74

వ. ఇట్లు సకలమంత్రతంత్రంబులకు నసాధ్యంబై యా బ్రహ్మరాక్షసావేశంబు సంస్తంభింపక విజృంభించులాగు చూచి ప్రధాను లెల్ల నాత్మగతంబున. 75

ఉ. మొత్తఁగఁ జొచ్చె గౌరవసమున్నతి వాయఁగ భూతవైద్యులం
దొత్తుల మొత్తినట్లు కడుదుర్భరభావము నొంది భూమిపా
లోత్తముదేహముం బడలె నున్నను గార్యము లే దిఁక న్నివే
కోత్తరబుద్ధిఁ జెప్పఁ డొకబుద్ధివిశేషము పెద్ద లందఱున్. 76

వ. అని వితర్కించుకొను చున్నసమయంబున. 77

గీ. బ్రహ్మరాక్షసువార్త నిరంకుశుండు, విని మరుత్కాంతశాపంబు వెడలఁ ద్రోయ
నిదియె తఱి యంచు వచ్చె భూమీశమంత్రు, లున్నపనిలేక చింతించుచున్నకడకు. 78

క. వచ్చి నమస్కారం బని, యచ్చోఁ గలపెద్ద లెల్ల నాదరమునఁ జో
టిచ్చి వసింపఁగఁ జేయఁగ, నచ్చతురాననకులీనుఁ డనియె నృపాలా. 79

ఉ. దుందుడుకాఱి శాత్రవులదోర్బలసంపదఁ జక్కుచేసి ధా
త్రిం బనబాహుపీఠమునఁ దిన్నదనంబుగ నిల్పి భోగసం
క్రందనుఁ డై ప్రజ ల్బొగడ రాచఱికం బొనరించునట్టిశ
త్రుందము నంతవానికిని దుష్టపుదైవము కీడు దెచ్చె నే. 80

గీ. సత్యసంధులఁ జేర్చునసత్యపరులఁ, ద్రోచు ననఘుల రక్షించు దుష్టకర్మ
గల్గువారల శిక్షించు ఘనులఁ బెంచు, హీనులను ద్రుంచు దయ నిట్టినృపతి కలఁడె. 81

వ. అని యనేకవిధంబుల మనుజనాథు వర్ణనము చేసి పిదప 'దైవంబుఁ దిట్టి తలంచిన
నా కొకదైవలీల గల దంచుం బల్కి మెల్లన శరీరంబు గగురుపొడవ. 82

మ. ఒకనిట్టూరుపు పుచ్చి కన్నుఁగవ నీ రుప్పొంగఁగా నావలిం
చి కరాబ్జంబులు మీఁది కెత్తి తనుయష్టిం గంప మేపాఱ నిం
చుక యాలాపము చేసి వెక్కసముగా శోకించి శోకించి వేఁ
డుకొనంగా నొకకొంతసేపునకు నాటోపంబు సంధిల్లఁగన్. 83

గీ. ఇపుడు పుట్టినపాషాణ మెల్లఁ గొట్టి, తుమురుగాఁ జేసి ధరణిపైఁ దూరుపెత్త
రాజుఁ బట్టినయాబ్రహ్మరాక్షసుండు, విడుచుఁ గాని మఱేమిట విడువఁ డనిన. 84

క. ఇదియా నిది గా దనియెడి,సదనులబోధంబు లేక సచివావళియా
నిది మంచికార్య మనుచు, న్మది నెన్న విపత్తి మతికి మతికిం బొందెన్. 85

గీ. రాయి దిగులంగఁ గొట్టిన రాజునొడలి, బ్రహ్మరాక్షసుఁ డేగునే పార్థివేంద్ర
ధరణిపైఁ ‘బృష్ఠతాడనా ద్దంతపతన’, మనిన పరిహాసవాక్యము సార్థమయ్యె. 86

వ. ఇట్లు నిశ్చయించి వారు సకల భూప్రజల రప్పించిన. 87

క. శతతాళదఘ్నమగున, య్యతులగ్రావంబుఁ జూచి యఖిలగ్రామా
గతులైనమ్మానవులు తమ, శ్రుతసాధనవిధులచేతఁ జూర్ణము సేయన్. 88

సీ. గబ్బిగుబ్బలమీఁది కస్తూరికాపంక, మాణిముత్తెపుఁ జేర్ల నంటుకొనఁగ
జాలువాబంగారు జలపోతనుచ్చుపై, నొడిదారములకాంతి జడికొనంగఁ

గులుకుఁ జెక్కులలోన గురివెంద తాటంక, రోచులు దాఁగిలిముచ్చులాడ
నడురాజు వెంగలు నున్న రోహిణిమాడ్కి, మోముపై ముంగరముత్య మలరఁ
గీ. కాలఘనకల్పకైశికాకల్పకల్ప, పుష్పగంధంబు దిక్కుల బుగులుకొనఁగ
వెలఁది పాషాణమార్గంబు వెడలి నాఁడు, కదలిలోపలఁ బుట్టిన క్రమము దెలిపె. 89
వ. ఈరీతి నన్నాతి రాతిపొడి వెడలి నిలిచిన సకలజనంబులు తమమనంబుల. 90
సీ. కొటకొటఁ గురియునో జుంటితేనియ మోవి, నొదవునో జాబిల్లి కొదవ నుదుట
విసరునో శృంగారరసవృష్టి కొప్పునఁ, దొలఁకునో యమృతంబు పలుకులందు
రాలునో కుముదపత్త్రములు చూపులయందు, వెడలునో సింగిణివిండ్లు బొమల
వెళ్ళఁబెట్టునొ పూర్ణవిధుకాంతి మొగమున, దిగజారునో పైఁడితెలివి మేన
గీ. వెడలఁ బొంగునొ చెక్కుల విమలరత్న, దర్పణద్యోతనిగనిగల్ తఱచు గాఁగ
జోడుకూడి చెలంగునో చూడఁ జూడ, గబ్బిగుబ్బలఁ గోడెజక్కవలకవలు. 91
ఉ. గుత్తపు గుబ్బలాఁడి సుమకోమలి ముద్దులగుమ్మ మల్లిపూ
గుత్తి మెఱుంగుఁదీఁగె లతకూన మనోజురవాళి జాళువా
ముత్తెపుఁగోల చంద్రకళ మోహనమంత్రము కాంతిరాశి యీ
పుత్తడిబొమ్మ యేకరణిఁ బుట్టెనొకో యుపలంపుధూళిలోన్. 92
సీ. జిలుఁగుఁబయ్యెద జాఱఁ జికిలిగుబ్బలకాంతి, దిగజార దిశ లెల్లఁ దెలివిపఱప
నలవోక గాఁ జూడ నసమాస్త్రనిశితమార్గణపరంపర లొక్కరాశిఁ బడఁగఁ
గరపంకజము లూఁపఁ గనకకంకణఝుణ, నాదసంపద గుమానముగఁ జెలఁగ
బ్రతిపదంబున నూపురఝుళంఝుళవిరావమున మూఁగఁబడి హంసములు దొలఁగఁ
గీ. వనరు చాతుర్యధుర్యసౌందర్యరేఖఁ, ఎగిలి వీడనిచూపుల మగిడి డిగియు
రాక మర్త్యుల వెంటాడి రా నమర్త్య, నీరజాక్షి నిరంకుశుఁ జేర వచ్చె. 93
క. చనుదెంచి వచ్చి నిలిచిన, వనజేక్షణఁ గౌఁగిలించి వసుధాసురనం
దనుఁడు నయనాంచలాశ్రులు, కొనగోరఁ దొలంగ మీటుకొనుచుం బలికెన్. 94
క. నాకై లోకైకస్తు, త్యాకారము రాతిలోన నణఁగించి మనో
వ్యాకీర్ణశోకభరమున, నాకులపడి యుంటివలసె నో తరళాక్షీ. 95
వ. అది విని యయ్యరవిందదళాయతాక్షి భూసురనందనున కిట్లనియె. 96
సీ. నలునకా శనిచేతియలఁత హరిశ్చంద్ర, మహిపాలమౌళికా మాలకొలువు
రోహిణీభర్తకా రాహుచేఁ బడుపాటు, పంచసాయకునకా భస్మమగుట
వనజసంభవునంతవానికా తలఁపోక, పాకశాసనునకా బ్రహ్మహత్య
యరవిందనేత్రునకా బోయచేఁ జావు, హరునకా భిక్షాటనావసక్తి
గీ. ఘనుఁడు రామనృపాలునకా తలంప, నుత్కటంబైన పత్నీవియోగదుఃఖ
మెంతవారికిఁ గాని మహీసురేంద్ర, కర్మ మనుభవనీయంబు గాక పోదు. 97

క. ఆపద లెవ్వరికైనన్, బ్రాపింపక పోవు వానిఁ బాపఁగ మిగులన్
బ్రాపగుచుట్టము గలుగుట, పో పుణ్యవిపాకఫలము భూసురవర్యా. 98

ఉ. ఆపదకైనబంధుజన మక్కఱదీర్చుధనంబు రోగమున్
బాపఁగఁ జాలునౌషధము పాపవిముక్తినిఁ జేయుపుత్త్రుఁడున్
గోపనుడంము తెల్వి బుధకోటికి మెచ్చగువిద్య దీనసం
తాపముఁ జూడలేనిదయ దైవవశంబునఁ గాక కల్గునే. 99

గీ. నాకు నినువంటి వినయనిర్ణయధురీణు, పొందు గలుగంగఁ గాదె యోభూసురేంద్ర
పాకశాసనదత్తశాపము దొలంగె, నరతరంబైననిర్జరత్వంబు గంటి. 100

క. అని పలికి ధారుణీసురు, తనయాగ్రణి పూర్వమైనదయ తప్పకుమీ
నిను మఱవ నేనె వత్తున్, గనియుం గనకుండఁ గా నొకానొకవేళన్. 101

చ. వినయగుణోత్తరుండవు వివేకసమగ్రుఁడ వార్యకోటిలో
ఘనుఁడవు నీతిశాలి వది గాక మనోహరమూర్తి వెంతయున్
వనితకు నిన్నువంటిమగవానికవుంగిలి గల్గుటల్ మనం
బునఁ దలపోయఁ బూర్వకృతపుణ్యవిపాకము గాక కొంచెమే. 102

క. తనువుం దనువుం గూడుట, ఘనతరసంసర్గఫలము గాదు తలంపన్
మనమున్ మనముం గూడుట, యనుపమసంసర్గమహిమ యవనిసురేంద్రా. 103

క. అది గాక మనకు మదియున్, మదియుల్ల గలసినది యింక మఱపులు గలవే
ముద మొదవఁ బోయి వచ్చెదఁ, ద్రిదివంబున కనుచు రంభ దివికిం జనియెన్. 104

సీ. చామరగ్రాహిణీస్వర్ణకంకణఝణ, త్కారపోషితనటీకటకనినదుఁ
దనులతాముకుళమేధావిధాయకసౌర, గాయకగేయసంకలితపులకు
ధవళసారసలసత్కాసారమతికార, ణాంబకాంబుజసహస్రాంచితాంగు
వర్ణితదోర్గతాస్వస్తికామరయోషి, దభిరామకాంతిభాగుభయభాగు

గీ. నిర్జరాచార్యజల్పితనీతిశాస్త్రి, వచనకంపితమూర్ధపార్శ్వప్రదీప్త
రత్నమయకుండలప్రభారాజమాను, నింద్రుఁ జేరంగ వచ్చెఁ బూర్ణేందువదన. 105

క. చనుదెంచి మ్రొక్కి నిలిచిన, వనితామణిఁ జూచె దివిజవల్లభుఁడు రవు
ల్కొనుకోపవహ్నికీలల, కును బొమముడి ధూమపంక్తి కొదువం దీర్పన్. 106

వ. ఇవ్విధంబునఁ గోపోద్రిక్తంబుగాఁ జూచి యిట్లనియె. 107

గీ. లంజ విటుఁ డొనర్చులాలనభరమున, మఱచె నేమొ కాక మమ్ము లక్ష్య
పెట్టదో ప్రభావపేశలత్వమున లే, కున్న శాపభీతి నొందకున్నె. 108

వ. అని రంభ నుద్దేశించి. 109

గీ. తొలుతఁ జేసినట్టిదుష్టకర్మంబున, సంగ్రహింపరానిశాప మొందె
స్వర్గసంపునడకఁ జరియింపు మిపుడైన, మగువయోజ మాన మందుగలదె. 110

క. భూపాలయంబునఁ బలురా, యై వెలయు మ టన్న విభవమాసపడి దివిన్
నీ వెంతచుట్లఁ బెట్టినఁ, బోవునె శాపంబు భోగములఁగా కబలా. 111

క. అని కోపగించి పలికిన, యనిమిషవిభునకును మ్రొక్కి యది వినిపించెన్
వను శపియించుట మొదలుగ, ఘనతరశాపోపశాంతి గడవల గాఁగన్. 112

క. ఓహో యింతయపాయస, మీహితుఁడా విప్రసూతి యటుఁ గా కున్నన్
సాహసికుఁ డై జయించునె, యాహా నెయ్యంబుతోడ హరు జూదమునన్. 113

మ. సొగటా లాడి హరుం జయించినజనస్తోతవ్యచారిత్రుఁ డా
జగతీదేవకుమారుఁ డాతనికి నీశాపంబు వారించు టెం
త గణింపం గనుఁగో ముదం బొదవె నద్ధాత్రీసురుం జాత మం
చు గజశ్శ్రేష్ఠము నెక్కి వచ్చె హరి యస్తోకోన్నతిన్ ధాత్రికిన్. 114

క. సురరాజు వచ్చెఁ జనుదెం, చిరి తమతమవాహనములు చెలఁగఁగ విద్యా
ధరగుహ్యకాప్సరసకి, న్నరరక్షోయక్షసిద్ధనాకనివాసుల్. 115

వ. అట్లు దనకుం బ్రసన్నుఁ డైనదేవేంద్రునకు దండప్రణామంబులు చేసి యాభూసుర
నందనుం డి ట్లనియె. 116

సీ. బలవృత్రనముచిజంభపులోమముఖదైత్య,వన వహ్ని హేతి యెవ్వాని హేతి
చిత్రసంగరజయశ్రీకరగ్రహణ ని,ర్వహణవిహస్త మెవ్వానిహస్త
మనఘకర్మాయాతఘనతరైశ్వర్యని,ర్వ్యథపుణ్యలోక మెవ్వానిలోక
మసమానకారుణ్యరసవర్షిలోచన,వనజనికాయ మెవ్వానిలోక
గీ. మమరవనమధ్యకేళిసౌధాంతరాళ, వర్ణ్యతరసంప్రచరణ మెవ్వానిచరణ
మట్టిలోకైకవందితు నప్రమేయు, నిన్ను వర్ణింపఁగా నేర్తునే సురేంద్ర. 117

శా. వంశారణ్యముఁ గాల్చు పావకుగతిన్ వర్ధిష్ణు వై విద్విష
ద్వంశారణ్యము నిర్దహించు భవదుద్దామప్రతాపాగ్ని శీ
తాంశుస్ఫూర్తులు సంశ్రితావళికి నీయాకారరేఖల్ త్రయ
స్త్రింశత్కోటిసుపర్వనాథుఁడవు కీర్తింప న్నినున్ శక్యమే. 118

గీ. తగఁ బరాగము గప్పినతమ్మికొలను, మాడ్కి హరిచందనాలిప్త మగుచు వేయుఁ
దనులతో నొప్పు నీయుదగ్రప్రదీప్త, తనువుఁ గీర్తింప నేర్తునే యనిమిషేంద్ర. 119

వ. అని యనేకప్రకారంబులం గీర్తింప నన్నిలింపసార్వభౌముండు. 120

ఉ. మెచ్చితి నీప్రవీణతకు మేలు ధరాసురవర్య వేఁడుకొ
మ్మిచ్చెద నీకభీష్ట మన నెంతయు సమ్మద మంది వాంఛితం
బిచ్చెద వేని నా కనిమిషేశ్వర యీధరణీతలేశ్వరున్
సచ్చరితాగ్రగణ్యు గ్రహసంభృతు నిగ్రహుఁ జేసి కావవే. 121

చ. అన నిది యెంతమాత్రము, ధరాసురనందన వేఁడు మింక నొం
డనుపమ మైనకోర్కి యన నాబలసూదనుతోడ బ్రాహ్మణుం

డనిమిషలోకనాథ విబుధాబ్జముఖీమణి రంభపట్టునన్
జన దభిలాష మేమియును సారసగంధిని నా కొసంగవే. 121

ఉ. నా విని నవ్వి యవ్విబుధనాయకుఁ డిట్లను విప్రసూతితో
నోవిటసార్వభౌమ వికచోత్పలలోచన రంభ నిత్తుఁ గా
కావసుధాస్థలిన్ దివిజకాంతల నుండఁగరాదు వచ్చుచుం
బోవుచు నుండు భూతలికి భోగముఁ జేకొను పూర్వరీతిగన్. 123

వ. అని యనేకదండప్రణామంబులు సేసి నిలిచిన. 124

శా. రింఖాపాతమునం జదల్ గదల నిర్విచ్ఛేదవారానిల
ప్రేంఖద్వాతపరంపరల్ దసల నాఖీలంబుగాఁ బర్వ నై
శృంఖల్యంబునఁ బట్టపల్లవుసిరుల్ చేర్వార నుచ్చైశ్శ్రవః
కంఖాణంబు గదల్చె నాసవుఁడు దిక్పాలాదిసంసేవ్యుఁ డై. 125

సీ. అప్పు డారాజు భూతావేశనిర్ముక్త, దేహుఁ డై కాంతిసందీప్తుఁ డయ్యెఁ
దదనంతరమున రత్నంబుల నభిషిక్తుఁ, జేసిరి మంత్రులు భూసురేంద్రు
నావిప్మట నృపాలకాంతాపురస్త్రీలు, తమతమసొమ్ము లెంతయు నొసంగి
రటుతరువాత దేవాంగనామణి యగు, రంభ యేతెంచి సంరంభ మొదవ
గీ. గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి యోగుణసముద్ర, నీకతన శాపమోక్షంబు నాకు దొరకె
నీవలన నచ్చరలలోన నేప గంటి, నిన్నుఁ గూరిచి హరియు మన్నించె నన్ను. 126

క. వినవోయి నిరంకుశ నీ, కును నాకును లోకభర్త కూర్చినయిష్టం
బునఁ బొయ మని యెఱుంగుము, చనియెడ నిప్పటికి మగిడి చనుదెంతుఁ జుమీ. 127

క. అని యనిమిషభామిని పో, యినపిమ్మటఁ దల్లిదండ్రు లెంతో సంతో
షనితాంతహృదయు లై పు, త్రునిఁ గౌఁగిటఁ జేర్చి పులకపూర్వాహతను లై. 128

క. తనయా నిన్నింత నయా, ఘ్నుని ప్రాప్త మెఱుంగ లేక యొకమానవమా
త్రునిఁ గాఁగఁ జూచి నిరసిం, చినయపరాధంబు నారసి క్షమింపఁగదే. 129

సీ. ఒకనికి శక్యమే యురగభూషణుతోడ, నలఘుచాతురి జూద మాడి గెలువ
గెలిచెఁ బో యొకనికిఁ దెలియునే సామాన్య,రమణుల నడుగక రంభ నడుగ
నడిగెఁ బో యొకనికి నలవియే సురకాంత, లాలించి భూమి నిల్లాలిఁ జేయఁ
జేసెఁ బో యొకనికిఁ జెల్లునే చిరభోగ్య, మగునింద్రశాపంబు నపుడె మాన్ప
గీ. నీకుఁ దక్కఁగ వికచనాళీకలోచ, నామనోహరదేహసౌందర్యధుర్య
తానివారితకీర్తిలధామ సోమ, ధగకృపాపాత్రపుత్రకందర్పదర్ప. 130

క. అని వినుతి సేయుజననీ, జనకుల బహుళార్థములను సంతుష్టులుగా
నొనరించి రంభయనుమతిఁ, దనయంగనయందు సుతయతనయులఁ గాంచెన్. 131

వ. మఱియు నతండు న్యాయవ్యాకరణవ్యాఖ్యానాసక్తమానసతత్త్వపరాయణపరిప్రాప్తవిజ్ఞాన
పాటవంబున నేకవాక్యప్రతిష్ఠాపనాచార్యుండును ద్విజవంశపావనుండును త్రిసర్గనిర
తుండును జతుర్వేదపరాయణుండును బంచశరాకారుండును షట్శాస్త్రపారీణుం
డును సప్తాశ్వతేజుండును నష్టభోగసంపన్నుండును నవనిధానసంపన్నుండును దశదిశా
పూరకకీర్తిమండలుండు నై చెలంగె. 132

క. ఎటువంటిదురాచారున, కెటువంటిజగత్ప్రసిద్ధి యొదవెఁగితే రాజా
యటు గానఁ బూర్వపుణ్యో, త్కటభావం బల్పు నైన ఘనుఁ గావించున్. 133

చ. అని ముని ధర్మశీలవసుధాధిపమౌళికి నేర్పరించిచె
ప్పినకథ బాల్యచాపలము పెంపున స్వామికి విన్నవించితిన్
జనకుఁడు బాలుఁ డాడునపశబ్దవచోనివహంబుచేత నె
మ్మనమున మోదమందుక్రియ మామకవాక్కుల సంతసిల్లుమీ. 134

మ. మదనధ్వంసక తారభూమిధరధామా ధామధామాక్షసం
మదసంధాయక దివ్యనామ నిజవామావామవామాంగ దు
ర్మదసంతావళదానవప్రవరభీమా భీమభీమత్వసం
పదగాకీకృతదుష్టదైత్య ధృతసోమా సోమసోమేశ్వరా. 135

శా. భస్మోద్ధూళితదేహపోషణకళాపారీణ వారాకరా
కస్మాదుద్ధితకాలకూటవిషదిగ్ధగ్రీవ పాదాంబుజా
తస్మర్తృవ్రజకల్పభూజ కరుణార్ద్రన్యేక్షణా సేవమా
నాస్మత్పుత్రకమత్తనూభవకనాగాఖ్యాంకలింగాహ్వయా. 136

క. అతులతరసోమవార, వ్రతనియమధురీణహృదయవారిజ సాధ్వీ
శతవినుత చెన్నమాంబా, ప్రతిదినసంసేవ్యమానపదపంకేజా. 137

గద్యము. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధవర్ణవర్ణనీయకవిత్వతత్త్వధౌరేయ పెదలింగ
నార్యగర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానమానస
సకలవిద్వజ్జనవిధేయ రుద్రయనామధేయప్రణీతం బైననిరంకుశోపాఖ్యానం బనుమహా
ప్రబంధంబునందు సర్వంబుఁ జతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

☞ ఈకావ్యపుఁ బీఠికలో 10 వ పఙ్క్తిలో 'క్రీ॥ శ॥' అనుదానికిఁ బిదప '1620 సంవత్సరములు' అని చదువునది.

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు ముద్రితము.—1916.

	ప్రతి 1-కి రూ.	అ.
రసికజనమనోభిరామము, శుద్ధప్రతి ...	0	8
రుక్మిణీపరిణయము ,, ...	0	6
రాజశేఖరవిలాసము, కూచిమంచి. తిమ్మకవిది ...	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము ...	0	8
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము ...	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము ...	1	4
నిరంకుశోపాఖ్యానము ...	0	6
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ. వెంకమ్మప్రణీతము, చక్కనికూర్పు	0	14
పంచతంత్రము, నారాయణకవికృతము ...	0	12
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు ...	[illegible]	12
ఉత్తరహరివంశము, సోమనాథకృతము ...	1	4
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము ...	0	8
సులక్షణసారము, సటీక ,, ...	0	8
ఆంధ్రబ్రహ్మాండపురాణము ...	4	0
దసరాపద్యములు ,, ...	0	1
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము, కాలికోబైండు ...	0	12
అప్పకవీయము, చక్కనికూర్పు, అట్టబైండు ...	1	6
డిటో కాలికోబైండు ...	1	10
వేమనపద్యములు, చక్కనికూర్పు ...	0	4
డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో ...	1	0
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు ...	1	0
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...	0	4
డిటో ,, గట్టుప్రభువుకృతము ...	0	6
భోగినీదండకము, బమ్మెర. పోతరాజప్రణీతము ...	0	1
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు ...	0	6
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి ...	0	6
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు ...	0	6
నలచరిత్ర, ద్విపద ...	0	14
రూపవతి, రాజపుత్రస్త్రీసాహసపుకథ, శ్రీ ఎనమంద్ర. నారాయణమూర్తిగారిది	0	8
శ్రీనాథునివీథినాటకము ...	0	2
రాజయోగసారము, ద్విపద ...	0	4
కన్యాశుల్కము, శ్రీ గుఱ్జాడ అప్పారాయకృతము ...	0	12
కృష్ణాకుమారీనాటకము, శ్రీ సీతారామకవిగారిది ...	0	10
ఆంధ్రవచనభాగవతము, ౩ సంపుటములు ...	7	0
సంగ్రహరామాయణము, సులభశైలి, శ్రీ శేషాద్రిశర్మకృతము ...	0	8
సంస్కృతనాటకకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము, సులభశైలి ...	0	12

	ప్రతి 1-కి రూ.	అ.
దశకుమారచరిత్రము. శ్రీ ఏనముచింతల. సంజీవరాయశాస్త్రికృతము ...	1	4
శివాజీచరిత్ర ...	0	6
శ్రీరామానుజాచార్యచరిత్ర ...	0	2
శ్రీశంకరాచార్యచరిత్ర, ప్రతిమతో ...	0	2
రామకృష్ణపరమహంసచరిత్ర ,, ...	0	2
బాలగంగాధరతిలకుగారిచరిత్ర, ప్రతిమతో ...	0	2
దాదాభాయి నౌరోజీచరిత్ర ,, ...	0	1
అనిబిసెంటుచరిత్ర ,, ...	0	1
వివేకానందస్వామి జీవితము, ప్రతిమతో ...	0	1
శ్రీకృష్ణదేవరాయచరిత్ర ,, ...	0	2
స్వామిరామతీర్థజీవితము ...	0	1
శ్రీగైక్వారుగారి ఉపన్యాసములు ...	0	2
శాలివాహనచరిత్ర ...	0	2
శ్రీబుద్ధచరిత్రము ...	0	4
సోదరినివేదితజీవితము ...	0	2
చక్కనుపూర్వకథలు, శ్రీసీతారామశాస్త్రి కృతము, క్రొత్తకూర్పు ...	1	4
మర్యాదరామన్నకథలు, చక్కనికూర్పు ...	0	2
పరమానందశిష్యులకథలు ...	0	4
తెనాలిరామలింగనికథలు, జీవితము ...	0	4
గెడుకపగటిముక్క- కథలు ,, ...	0	2
మైరావణచరిత్ర ...	0	2
ఈసపునీతికథలు, క్రొత్తకూర్పు 1-వ భాగము ...	0	6
షేక్స్పియర్ నాటకకథలు, సులభశైలి ...	1	4
అరేబియన్ నైట్స్కథలు, చక్కనికూర్పు ...	1	4
లార్డుక్లైవు జీవితము ...	0	6
శ్రీగురుజాడ, శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు ...	2	8
తారాభాయి, చక్కనినవల ...	0	12
ఆనందమఠ, నవల, నూతనముద్రితము ...	0	12
ఐవన్హో, నవల ...	0	6
మదాలస ,, ...	0	10
టిప్పుసుల్తాన్, నూతనకవితాశైలిని శ్రీ ఉమాకాంతముగారిచే విరచితము	1	4
సీతారామము, శ్రీతల్లాప్రగ్గడ. సూర్యనారాయణరావుగారిది ...	1	0
ఉన్మాదిని నవల ...	6	4
రాధారాణి ,, ...	0	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.